ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 10, జనవరి 2023 16 పేజీలు



# సీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్



16లో...




# ఖమ్మం వేదికగా బిఆర్ఎస్ శంఖారావం

## 18న బిఆర్ఎస్ ఆవిర్భావ సభ

- సిఎం కేసీఆర్‌తో పాటు ముగ్గురు ముఖ్యమంత్రుల హాజరు
- 100 ఎకరాల్లో 3 లక్షల మందితో భారీ సభకు కసరత్తు
- నేడు జిల్లాకు రానున్న మంత్రి హరీష్‌రావు

బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఖమ్మం వేదికకాబోతోంది. టిఆర్ఎస్ బిఆర్ఎస్‌గా మారిన తరువాత తొలి బహిరంగ సభను ఖమ్మంలో నిర్వహించాలని పార్టీ నిర్ణయించింది. ఈ బహిరంగ సభకు ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మరో మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రాష్ట్రాల ప్రధాన ప్రతిపక్ష నాయకులు హా జరుకానున్నారు. ఈ నెల 18న జరుగనున్న బిఆర్ఎస్ శంఖారావం సభ విజయవంతానికిగాను మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు అదిష్టానం సోమవారం దిశానిర్దేశం చేసింది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

2లో..



2లో..

# ధర్మాగ్రహం

## వార్త కథనమే సుమోటోగా కోర్టు చర్యలు

- లడ్డూ ప్రసాదానికి బూజుపై చర్యలకు ఆదేశాలు
- జడ్జి ఆదేశాలతో చర్యలకు పూనుకున్న పోలీసులు
- సీఐని అడ్డుకున్న దేవస్థానం సిబ్బంది
- 3 గంటల పాటు ఆందోళన
- ఆర్డీవో జోక్యంతో సర్దుమనిగిన వివాదం
- విచారణకు ఆదేశించిన దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్



ఆందోళన చేస్తున్న దేవాలయ సిబ్బంది

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో బూజు పట్టిన, నాణ్యత లోపంతో ఉన్న లడ్డూ ప్రసాదాలపై ఆదివారం ప్రభాతవార్త కథనాలతో స్పందించిన జ్యుడిషయల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జీ నీలిమ లడ్డూ ప్రసాదాల తయారీ కేంద్రం, కౌంటర్‌లపై విచారించి చర్యలు తీసుకోవాల్సిందిగా లిఖిత పూర్వకంగా స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నాగరాజురెడ్డిని ఆదేశించారు. జడ్జీ ఆదేశాలతో దేవస్థానం ప్రసాదాల కౌంటర్‌ను, ప్రసాదాల తయారీ కేంద్రాన్ని పరశీలించడానికి వెళ్ళిన సీ.ఐపై దేవస్థాన సిబ్బంది ఎదురుదాడికి దిగిన సంఘటన సంచలనాత్మకమైనది. ఈ సందర్భంగా దేవస్థానం సిబ్బంది దేవస్థానానికి

# బీజేపీ గూటికి పొంగులేటి



## 18న అమిత్‌షాతో భేటి

- సంక్రాంతి తర్వాత అధికారికంగా చేరికలు
- ఖమ్మంలో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు

ఖమ్మం, ప్రభాతవార్త:

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కమలం గూటికి చేరడం ఖాయమైపోయింది. పొంగులేటి పార్టీ మార్పుపై గత కొంత కాలంగా వస్తున్న ఊహాగానాలకు తెరదింపుతూ ఈ నెల 18న ఢిల్లీ వేదికగా కీలక ప్రకటన చేసే ఆవకాశం కనిపిస్తోంది. ప్రధాన అనుచరులతో కలిసి ఈ నెల 18న అమిత్‌షాతో భేటి కానున్న పొంగులేటి తన రాజకీయ భవితవ్యం బిజెపి పెద్దలతో చర్చించనున్నారు. ఆ తర్వాత అధికారికంగా ఖమ్మం వేదికగా జరుగనున్న భారీ బహిరంగ సభలో పొంగులేటి కాషాయ తీర్థం పుచ్చుకొనున్నారు. బహిరంగ సభకు అమిత్‌షాతో పాటుగా పలువురు కేంద్ర మంత్రులు, రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 18న ఖమ్మంలో బిఆర్ఎస్ ఆవిర్భావ సభ అనంతరం బిజేపి బహిరంగ సభ ఉండే ఆవకాశలు కనిపిస్తున్నాయి.



15లో...

# ఘనంగా ఎమ్మెల్యే కందాళ జన్మదిన వేడుకలు

# ప్రమాదకర ప్రచారం

- ఆ కీలక అభ్యర్థికి వ్యతిరేకంగా మంత్రాంగం
- భయపడుతున్న ఏజన్సీ గిరిజనేతర రైతులు
- అశ్వారావుపేట నియోజకవర్గంలో తాజా రాజకీయం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

మారుతున్న కాలమాన పరిస్థితుల్లానే.., రాజకీయాల ఒరవడిలో కూడా పెనుమార్పులు సంభవిస్తున్నాయి. ఎన్నికల్లో పోటీచేసే పార్టీల-వ్యక్తుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో..,ఒకరిపై మరొకరి ఎత్తులు, పై ఎత్తుల వ్యవహారం అనేక ఆసక్తికర మలుపులు తిరుగుతున్నది. ఇది ఏ స్థాయికి చేరిందంటే..,ప్రస్తుత అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గపు రాజకీయాల్లో ప్రమాదకర ప్రచారాలకు కూడా దారితీస్తున్నది.



2లో..

# ఖమ్మం వేదికగా బిఆర్ఎస్ శంఖారావం

(మొదటి పేజీ తరువాయి..)

ఈ నెల 18న సీఎం కేసీఆర్ ఖమ్మం రానున్నారు. ఇందు కోసం పార్టీ, అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేస్తోంది. నూతన జిల్లా సమీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించనున్నారు. అదే విధంగా బీఆర్ఎస్ జాతీయ పార్టీగా మారిన తర్వాత బీఆర్ఎస్ తొలికేక ఖమ్మం గుమ్మంలో ప్రతిధ్వనించనుంది. ఈ సభకు బీఆర్ఎస్ ఆదినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మరో ముగ్గురు ముఖ్యమంత్రులు కేజ్రీవాల్, భగవంత్‌మాన్ ,విజయన్ హాజరుకానున్నారు. యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ కూడా ఈ సభలో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారిన తర్వాత నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ ఇదే కావడంతో సభ విజయవంతాన్ని ఆ పార్టీ అధిష్టానం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ సందర్భంగా 3 లక్షల మంది భారీ సమీకరణతో సభను 100 ఎకరాల్లో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. భారీ కటౌట్లతో నేతలకు భారీ స్వాగతం పలకనున్నారు. ఈ సందర్భంగా ఆ ఏర్పాట్లను మంత్రి పువ్వాడ పిప రవికిరణ్‌తో కలిసి అడిషనల్ సీపీ బోస్, ఏసీపీ బస్వారెడ్డి, ఆర్అండ్‌బి ఈఈ శ్యామ్ ప్రసాద్ పరిశీలించారు. కాగా సభ ఏర్పాట్లపై స్థానిక నేతలతో సమీక్షించేందుకు మంత్రి హరీష్‌రావు మంగళవారం ఖమ్మం రానున్నారు.

### కేసీఆర్ చేతుల మీదుగా నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభం

నూతన కలెక్టరేట్ భవనం ఇక ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కానుంది. ఈ నెల 18న సీఎం కేసీఆర్ ప్రజలకు ఈ భవనాన్ని అంకితం చేయనున్నారు. ఆధునాతన సౌకర్యాలు, సకల హంగులతో నిర్మిస్తున్న ఖమ్మం సమీకృత కలెక్టరేట్ భవనం ప్రారంభానికి ముస్తాబైంది. ఈ నెల 18న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా ప్రారంభం కానుంది. వైరా ప్రధాన రహదారి వి వెంకటాయపాలెం వద్ద 20.10ఎకరాల విస్తీర్ణంలో రూ. 53.20కోట్ల వ్యయంతో నిర్మించారు. 2017లోనే పనులు ప్రారంభమైనప్పటికి కొన్ని అవాంతరాలు ఎదురయ్యాయి. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక చొరవతో వాటన్నింటిని అధిగమించి పనుల్లో వేగం పెంచారు. భవన సముదాయాన్ని జీప్లస్-2 విధానంలో నిర్మించారు. ఏ,బీ,సీ,డీ అనే 4బ్లాకులుగా విభజించారు. ఒక్కో బ్లాకులో 20 వరకు కార్యాలయాల చొప్పున మొత్తం 56ప్రభుత్వ శాఖలకు గదులను ఏర్పాటు చేశారు. పరిపాలనా సౌలభ్యం, ప్రభుత్వ పాలనను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సమీకృత కలెక్టరేట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఆధునాతన సౌకర్యాలు, సకల హంగులతో నూతన కార్యాలయాలను ఏర్పాటు చేస్తున్నది. అన్ని జిల్లాల్లోనూ ఒకే డిరజైన్, ప్రభుత్వ శాఖల కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండేలా సముదాయాలను నిర్మిస్తున్నది. ఇందులో భాగంగా ఖమ్మంలో ఖమ్మంలో వైరా ప్రధాన రహదారినీ వెంకటాయపాలెం వద్ద నయా కలెక్టరేట్ నిర్మాణం చేపట్టింది. పనులు ప్రారంభమైనప్పటి నుంచి సమీకృత భవన సముదాయం వేగవంతంగా పూర్తి చేయడంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారించారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని పరిశీలిస్తూ అధికారులకు సూచనలు చేశారు. పనులు పూర్తి అయ్యే వరకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. కలెక్టర్ వీపీ గౌతమ్ పలుమార్లు నూతన కలెక్టరేట్ భవనం నిర్మాణ పనులపై అధికారులతో సమీక్షించారు.చ సత్వరం పనులు పూర్తి కావడం ప్రతి వారం మంత్రి పువ్వాడ పర్యవేక్షించారు.

### 3అంతస్తులు... 4 బ్లాకులు

ఖమ్మం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం ఆకర్ణణీయంగా అద్భుతంగా తయారైంది. దీనిని జీప్లస్-2 విధానంలో నిర్మించారు. ఏ,బీ,సీ,డీ అనే 4బ్లాకులుగా విభజన చేశారు. ఒక్కో బ్లాకులో 20వరకు కార్యాలయాల చొప్పున మొత్తం 56ప్రభుత్వ శాఖలకు గదులను నిర్మించారు. సమీకృత కలెక్టరేట్ భవన సముదాయం కోసం 2017 మే 1న ప్రభుత్వం రూ. 35.38 కోట్లతో పరిపాలనా పరమైన అనుమతులను ఇచ్చింది. అయితే కలెక్టర్ భవన నిర్మాణ వ్యయం పెరగడంతో 2020 సెప్టెంబర్‌లో సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణ వ్యయాన్ని రూ. 53.20కోట్లు పెంచుతూ ప్రభుత్వ నిర్ణయం తీసుకున్నది. కలెక్టరేట్ మొత్తం విస్తీర్ణం 1,59,307 చదురపు గజాలు ఉంది. ఇందులో గ్రౌండ్‌ఫ్లోర్ 53.900ల చదరపు గజాలు మొదటి అంతస్తు 50.874చదరపు గజాలు, రెండో అంతస్తు 54,493త చదరపు గజాల్లో నిర్మించారు. గ్రౌండ్‌ప్రోర్‌లో కలెక్టర్ చాంబర్, అదనపు కలెక్టర్ చాంబర్‌లతో పాటు డీఆర్‌వో కార్యాలయాలు నిర్మించారు. 250మందితో సమావేశం నిర్వహించేలా సమావేశ మందిరం, వీడియో కాన్ఫరేన్స్ హాల్, కలెక్టరేట్ సిబ్బంది గదులు నిర్మించారు. మొదటి అంతస్తులో మంత్రులు, ఉన్నతాధికారులు, స్టేట్ చాంబర్, వీడియో కాన్ఫరెన్స్ హాల్, వివిధ శాఖలకు సంబందించిన కార్యాలయాలను ఏర్పాటు చేశారు. రెండో అంతస్తులో వీడియో కాన్ఫరేజ్స్ హాల్‌తో పాటు పలు శాఖల కార్యాలయాలను నిర్మించారు.

# ధర్మాగ్రహం

(మొదటి పేజీ తరువాయి..)

ప్రధాన అధికారి అయిన కార్యనిర్వహణాధికారి అనుమతి లేకుండా తమ పరమపవిత్రంగా భావించే స్వామి వారి అనుబంధమైన ప్రసాదాల తయారీ కేంద్రంలోనికి షూ తో రావడంతో క్షమించరాని నేరమని, తయారీ కేంద్రాలపై చర్యలు తీసుకునే అధికారం పోలీసు వారికి లేదని ఆరోపిస్తూ స్థానిక టిఎన్‌జీవోస్ సంఘాల సహకారంతో భారీ ఎత్తున ఆందోళనకు దిగారు. పరిస్థితి చేజారిపోవడంతో జిల్లా అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్ళడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి రత్నకళ్యాణి సంఘటన ప్రదేశానికి చేరుకుని ఇరువర్గాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించారు.

### -ఆర్డీవో జోక్యంతో సర్దుమనిగిన వివాదం

దేవస్థానంలో నాణ్యత లేని, బూజు పట్టిన లడ్డూ ప్రసాదాల విక్రయాల విషయంలో పోలీసు, దేవస్థానం అధికారుల మధ్య జరుగుతున్న ఘర్షణ వాతావరణాన్ని భద్రాచలం ఆర్డీవో రత్నకళ్యాణి చాకచక్యంగా పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. దేవస్థానం నందు ఇటీవల విక్రయించిన లడ్డూ ప్రసాదాలు చెడిపోయినవి విక్రయిస్తున్నారని ఆరోపణల నేపథ్యంలో పై అధికారుల ఆదేశాలతో చర్యలకు పూనుకున్న స్థానిక సీ.ఐ ప్రవర్తించిన తీరు కొంత విమర్శణాత్మకంగా ఉన్న మాట వాస్తవమేనని, హిందువులకు పరమపవిత్రమైన దేవస్థానంలో చర్యలకు ప్రయత్నించే సమయంలో నిబంధనలు పాటించాలని, స్థానిక దేవస్థానం అధికారుల దృష్టికి కూడా సమస్యను తీసుకువెళ్ళాలని, అవి పాటించడంలో కొంత పొరపాటు జరిగిన మాట వాస్తవమేనని, ఇరువర్గాలకు శాంతియుతమైన వాతావరణంలో చర్చలు జరపడం ద్వారా సమస్య సర్దుమణించిందని అన్నారు. అయితే జరిగిన సంఘటనపై, లడ్డూ ప్రసాదాల నాణ్యత ప్రమాణాలపై పూర్తి స్థాయి విచారణ జరపాల్సిందిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ తనతో పాటు మరో ఇద్దరు అధికారులను విచారణ అధికారులుగా ఆదేశిస్తూ కమిటీ ఏర్పాటు చేశారని, దీనిపై పూర్తి విచారణ జరిపి నివేదిక పై అధికారులకు సమర్పించడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ సమక్షంలో వివాదానికి కారణమైన ప్రసాద లడ్డూలను పరీక్ష నిమిత్తం ల్యాబ్‌కు పంపించడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు తయారు చేసిన లడ్డూల పంపిణీని నిలిపివేయడం జరిగిందని, భక్తులకు ప్రసాదాల పంపిణీ దృష్టిలో ఉంచుకుని నేటి నుండి తయారు చేసిన ప్రసాదాలను మాత్రమే భక్తులకు విక్రయించాల్సిందిగా ఆదేశించామని పేర్కొన్నారు.

### -విచారణకు ఆదేశించిన దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్

దేవస్థానంలో నాణ్యతలేని, బూజు పట్టిన లడ్డూల విక్రయంపై దేవస్థాన అధికారుల పనితీరును ఎండగడుతూ భక్తుల ఆందోళనను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్ జరిగిన సంఘటనపై పూర్తి విచారణ చేపట్టాలని ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో విచారణ అధికారులుగా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ విజయలక్ష్మి, స్థానిక ఆర్డీవో రత్నకళ్యాణి, ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ఫ్ డిప్యూటీ కలెక్టర్‌లతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించారు.

### -మా ఆరోగ్యానికి దిక్కు ఎవరని నిలదీస్తున్న భక్తులు

ముక్కోటి ఉత్తరద్వార దర్శనం సందర్భంగా తయారు చేసిన లడ్డూ ప్రసాదాలు వేలాదిగా మిగిలిపోవడంతో వాటిని ప్రసాదాల కేంద్రంలో



విక్రయానికి పెట్టి భక్తులకు బూజు పట్టి చెడిపోయిన లడ్డూలను ఇవ్వడంతో కొంతమంది భక్తులు వెంటనే స్పందించి ఆందోళన చేశారు. మరికొంతమంది లడ్డూ ప్రసాదాలను కవర్‌లలో ప్యాక్ చేసుకుని ఇండ్ల వద్దకు వెళ్ళి చూసుకునే సరికి చెడిపోయి ఉండడంతో చెడిపోయిన లడ్డూలు తింటే మా ఆరోగ్యానికి దిక్కుఎవరని సోషల్‌మీడియా వేదికగా ఆరోపిస్తున్నారు. ఇదే తరుణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కొత్తపల్లి మండలంలోని జడ్పీహైస్కూల్‌కు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు ఆదివారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకుని సుమారు 71 లడ్డూలను ప్రసాద విక్రయ కేంద్రాలలో కొనుగోలు చేసి నేరుగా పాపికొండల విహార యాత్రకు వెళ్ళారు. విహారయాత్రలో ప్రసాదాన్ని స్వీకరించడానికి అధ్యాపకుల సూచనల మేరకు విద్యార్థులకు ప్యాకెట్‌లలో ఉన్న లడ్డూలను తెరువగా అవి పూర్తిగా అన్ని లడ్డూలు బూజు పట్టి చెడిపోయి ఉండడం గమనించిన అధ్యాపకులు వెంటనే విద్యార్థులను తినవద్దని ఆదేశించారు. విద్యార్థులే గనుక ప్రసాదం స్వీకరించి ఉంటే విద్యార్థుల ఆరోగ్యానికి దిక్కు ఎవరిని ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం దేవస్థానానికి చేరుకుని ఆందోళనకు దిగారు. హుటాహుటిన దేవస్థానం అదికారులు చెడిపోయిన లడ్డూ ప్రసాదాలను తీసుకుని వాటి స్థానంలో సోమవారం తయారు చేసిన లడ్డూలను పంపిణీ చేశారు. కొసమెరుపు ఏమిటంటే వార్త పత్రికల్లోను, సోషల్‌మీడియాల్లోను బూజు పట్టిన లడ్డూ ప్రసాదాల వార్త ప్రచురితమైన వెంటనే దేవస్థానం ఆధీనంలో ఉన్న లడ్డూలను ఆ ప్రదేశం నుండి తొలగించి దేవస్థానం అధికారులు జాగ్రత్త పడ్డారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆదివారం రోజున భక్తులకు ఉచితంగా పంపిణీ చేసే ప్రసాదాల తయారీని ఆపివేసి మిగిలిపోయిన లడ్డూలను పంపిణీ చేసినట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### -ఆలస్యంగా స్పందించిన ఫుడ్ ఇన్స్‌పెక్టర్

రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజులుగా సోషల్‌మీడియా, పత్రికలు ద్వారా భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో లడ్డూ ప్రసాదాల నాణ్యత ప్రమాణాలు, బూజు పట్టిన లడ్డూలపై ఆరోపణలు కోడై కూస్తున్న దేవస్థానానికి 40 కిలోమీటర్ల దూరంలో జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు దృష్టికి రాకపోవడం ఆయన పనితీరుకు నిదర్శనమని భక్తులు ఆరోపిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం నుండి రాత్రి సమయం వరకు ధర్నాలు, ఆందోళన మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న మొద్దు నిద్దుర వదలని ఫుడ్ ఇన్స్‌పెక్టర్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే దేవస్థానానికి చేరుకున్నారు. అప్పటికే వివాదాస్పదమైన లడ్డూ ప్రసాదాలు ఆ ప్రదేశం నుండి తరలించడం జరిగింది. తాజాగా చేయబడిన లడ్డూ ప్రసాదాలను శాంపిల్‌గా తీసుకుని ల్యాబ్‌కు పంపించి, ప్రసాదాల క్వాలిటీపై నివేదికను ఉన్నతాధికారుల సమర్పిస్తానని తెలియజేయడం ఆయన పనితీరుకు నిదర్శనమని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ సంఘటనపై ప్రభాతవార్త ఫుడ్ ఇన్స్‌పెక్టర్‌ను వివరణ కొరకు పలు పర్యాయాలు చరవాణి ద్వారా ప్రయత్నించినా చరవాణికి స్పందించకపోవడం గమనార్హం.

# ప్రమాదకర ప్రచారం

(మొదటి పేజీ తరువాయి..)

ఎంఎల్ఏ అబ్యర్థిత్వానికి కొత్తగా నిలబడబోతున్న ఓ కీలక పార్టీ ప్రతినిధికి విరుద్ధంగా..ఈ సిగ్మెంట్‌లోని అన్ని మండలాల్లో చాపకిందనీరులా సాగుతున్న ప్రచారం (బహుశా దుష్ప్రచారం) మాత్రం..,విజయానికి ఆటంకం కాబోతున్నది. ఎన్ని "ప్యాచ్ వర్కులు" చేసినా ఓ బలమైన వర్గపు ఓటర్లను ఈ విషయంలో మెప్పించడం కష్టమవుతుంది. రాబోయే ఎన్నికల నేపథ్యంలో, నియోజకవర్గంలోని దాదాపు అన్ని మండలాల్లోని అనేకమంది రాజకీయ ప్రముఖుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు చేసిన ప్రయత్నంలో, ఈ ఆసక్తికర అంశం వెలుగుచూసింది. విశ్వసనీయతకు నిలువుటద్దమనే పేరున్న " ఓ రాజకీయ అగ్రజుని గూటి నుంచి " ఎన్నికల అబ్యర్థిగా ఇప్పటికే "అధికారికంగా" ఖరారైపోయిన ఆ "అనధికారిక" అబ్యర్థి గురించే ఇదంతా. అదేమిటో చర్చించుకుందాం.

### ఈయనొస్తే ఏజన్సీ గిరిజనేతరులకు ఇబ్బందులేనా ? :

సదరు అనధికార అధికారిక అబ య్యర్థికి వ్యతిరేకంగా నియోజకవర్గ వ్యాప్తంగా, తీవ్రస్థాయిలో వ్యతిరేక ప్రచారం సాగుతున్నది. నిజంగా ఈయనే ఎంఎల్ఏ అయితేకనుక, "గాలివాటు చూసి ఊరికి నిప్పు పెడతారంటూ" తీవ్ర పదజాలాలతో నొసలు చిట్లించడం చూస్తుంటే, ఆశ్చర్యమనిపించింది. ఈ అభ్యర్థిది పూర్తిగా గిరిజన హక్కులపై దృష్టిపెట్టే మనస్తత్వమని..,ఐతే ఆ ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిమీదా ఉన్న మాట కాదనలేనిది అయినప్పటికీ..,అదే సమయంలో ఏజన్సీలో గిరిజనేతర రైతుల బాగోగులు కూడా చూడాలనీ..,ఈ విషయంలోనే అవస్థలు ఎదురయ్యే ప్రమాదముంటుందంటూ, ఆందోళనలు వ్యక్తం కావడం గమనార్హం. 2009లో అశ్వారావుపేట ఎస్టిలకు ప్రత్యేక అసెంబ్లీ సిగ్మెంట్‌గా ఏర్పడ్డ నాటినుంచీ కూడా ఇక్కడి గిరిజనేతర రైతాంగమంతా కూడా ఒకటే ఆలోచిస్తున్నారు. పార్టీ అభిమానాల కన్నా కూడా, తమ భూముల అంశంలో వారంతా మనశ్శాంతిని మాత్రమే కోరుకుంటున్నారు. 1990 చివరి దశకం నుంచి 2002 దాకా దమ్మపేట-అశ్వారావుపేట మండలాల్లో సాగిన భూఉద్యమాల దెబ్బల గాయాలు గడచిన రెండుదశాబ్దాల నుంచీ మానుతున్నాయి. గిరిజన-గిరిజనేతర ప్రజలంతా సమన్వయంతో.,సఖ్యతతో మెలుగుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఓ పొలిటికల్ "ఏస్పిరెంట్" మీద ఈ తరహా ప్రచారం నిజంగా ప్రమాదకరమే. ఇది ఎప్పటినుంచీ మొదలయింది ? ఎక్కడ పుట్టింది ? ఇందులో అసలు వాస్తవమెంత ? అనే నిర్ధారణలు అందరికీ అవసరం. ప్రత్యేకించి ఆ అబ్యర్థికి-అతనిని తెరమీదకు తెస్తున్న " ఆ విశ్వసనీయతకు మారుపేరైన అగ్రజునికి, అతని ద్వితీయ శ్రేణి లీడర్లకు" కూడా చాలా ప్రధానం. ఎందుకంటే.,వీళ్ళు ఎవరినైనా ఎన్నికల్లో నిలబెడితే..,ఖచ్చితంగా అభ్యర్థులు నెగ్గితీరతారనే నమ్మకం ఉంది. ఇలాంటి సాంకేతిక కారణాలతో ఏదైనా తల్లకిందులైతే ఆ సెంటిమెంట్లు మాసిపోతాయి.

# న్యాయవాది కుటుంబంపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

## గ్రీవెన్స్ డే లో జాయింట్ కలెక్టర్‌కు, సి.పి. వినతి పత్రం అందజేత

ఖమ్మం, జనవరి 9, ప్రభాతవార్త

న్యాయవాదులు క్రిస్టఫర్ -అనురాధ దంపతులపై దాడి చేసినవారిని అరెస్టు చేసి వారిపై ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సోమవారం ఇక్కడ కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో పలువురు వివిధ కుల సంఘాల నాయకులు వినతి పత్రం అందచేశారు. జాయింట్ కలెక్టర్‌కు, కమిషనర్ కార్యాలయంలో సి.పి.కి న్యాయవాదుల దంపతులపై దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని వారు వినతి పత్రాలు అందచేశారు. అనంతరం మాట్లాడుతూ డిసెంబర్ 24న పోలీసులకు ఫిర్యాదు చేస్తే జనవరి 4వ తేదీ వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని , వారిని అరెస్టు చేయలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ నమోదులో తీవ్ర జాప్యం చేసిన ఖమ్మం ఎసిపి, అలాగే టూ టౌన్ సిఐ పైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి





చేశారు. న్యాయవాది కుటుంబంపై దాడి చేసిన వారిని అపార్టుమెంట్ నుంచి ఖాళీ చేయించి శాంతియుత వాతావరణం కల్పించాలని కోరారు. న్యాయవాది కుటుంబానికి రక్షణక ల్పించి స్పెషల్ ఐఎఎస్ అధికారితో ఈ దాడి ఘటనపై విచారణ జరిపించాలని, దాడిచేసిన వారిపై నాన్‌బెయిల్‌బుల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్యాచరణ ప్రకటించి ఉద్యమం నిర్వహిస్తామని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.వి.కృష్ణారావు, గుంతేటి వీరభద్రం, లింగాల రవి, భద్రూనాయక్, లక్కి కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి, పద్మాచారి, అబ్దుల్ రహమాన్, నజీమా,ప్రభాకర్, శ్రీను, కిషన్‌నాయక్, సతీష్‌నాయక్, వినయ్, పెరుగు వెంకటరమణ, ఉపేందర్‌నాయక్, చంద్రశ్రీ, అకిల్, సుధాకర్, రమ్య, వెంకటేశ్వర్లు, వీరన్న, రాము, రవీంద్ర, నాగలక్ష్మి, రమేష్, రాజు, మంగ, దాస్, మహారాజ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు వైరా లయన్స్‌క్లబ్‌లకు అవార్డులు

వైరా, జనవరి09,ప్రభాతవార్త:

ఉత్తమ సేవలకు గాను వైరా లయన్స్‌క్లబ్ గ్రేట్ విజన్ క్లబ్‌లకు 8 ఉత్తమ సేవలకు త్రివేణి సంగం జోన్ సోషల్‌లో జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్ అందించారు. జులై నుండి డిశెంబర్ వరకు చేసిన 260 పైగా కార్యక్రమాలను నిర్వహించినందుకు లభించాయి. విద్యార్ధులకు ఆర్ధిక సహాయం లాప్టాప్‌లు నిరుపేదలకు కుట్టుమిషన్‌లు, డయాబెటిస్ క్యాంపులు తదితర కార్యక్రమాలు నిర్వహించినందుకు అవార్డులు వచ్చాయి. వీటితో పాటుగా ఉత్తమ ప్రెసిడెంట్ అవార్డులను చింతోజు నాగేశ్వరరావు, డాక్టర్ శ్రీధర్‌గౌడ్‌లకు లభభించాయి.ఈ సందర్భంగా జిల్లా 320ఈ గవర్నర్ తీగల మోహన్‌రావు, ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ నల్గొండ, ఖమ్మం జిల్లాలో అభాగ్యులకు నిరుపేదలకు అండగా ఎప్పుడు లయన్స్‌క్లబ్‌లు ఉంటాయని వారు అనాననరు. జిల్లాలో మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. జిల్లాలో అన్ని క్లబ్‌లు సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉన్నాయని, రాబోయే ఆరు నెలల కాలంలో కూడా పర్మినెంట్ ప్రాజెక్టులు చేపట్టి జిల్లాల నెంబర్ వన్ స్థాయిలో ఉంచాలని వారు



అన్నారు. జోన్ సోషల్‌లో నీలాద్రి దేవాలయానికి జనరేటర్ సౌకర్యార్ధం రూ.2లక్షలను ధాతల నుండి సేకరించి అందజేస్తామని జిల్లా గవర్నర్ తెలిపారు. జోన్ సోషల్ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ వన్ గవర్నర్ సిహెచ్.శివప్రసాద్ జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరు మధు, క్లబ్ సెక్రటరీలు రాయపూడి వెంకటేష్, తోటకూర శ్రీకాంత్, కోశాధికారి కిషన్‌రాయి, మైక్రో క్యాబినెట్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, వనమా విశ్వేశ్వరరావు, మాదినేని సునీత, వై.బుచ్చిరామారావు, జిల్లా కమిటీ సభ్యులు నూకల ప్రసాదరావుఉ, నూకల శ్రీనివాసరావు, గజ్జల కృష్ణమూరినత, సభ్యులు కట్టా శేఖర్‌బాబు, యనమదినద శ్రీనివాసరావు, సూర్యదేవర శ్రీధర్, కొత్తా వెంకటేశ్వరరావు, పులి కృష్ణార్జున్‌రావు, షేక్ పాషా, కొణతాలపల్లి సుబ్బారావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేష్, కాటేపల్లి రామకృష్ణ, నూకల అన్నపూర్ణ, డాక్టర్ చంద్రకళ, దివ్య, లగడపాటి లక్ష్మీరాజ్యం, వుండ్రు వరలక్ష్మి, వనమా మణికుమార్, చింతోజు సీత, హనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

. .........

# ప్రమాదవశాత్తు గుర్తు తెలియని వ్యక్తి మృతి

బోనకల్, జనవరి 9, ప్రభాతవార్త :

ఆదివారం రాత్రి సుమారు 5:20గంటలకు ముందు బోనకల్, మోటమర్రి రైల్వే స్టేష్ను మధ్యన కెఎం నెంబర్ 518/29 ఎగువ లైను పట్టాలపై గోవిందాపురం గ్రామ సమీపంలో ఎగువకు వెలుతున్న గుర్తు తెలియని రైలు బండిలో నుండి ప్రమాదవశాత్తు ఒక గుర్తు తెలియని పురుషుడు (30) గల వ్యక్తి రైలు బండి నుండి ప్రమాదవశాత్తు జారిపడి మరణించాడు. ఈ వ్యక్తి ఆచూకి ఇంతవరకు తెలియలేదు. ఇతను వద్ద లభించిన రైల్వే టికెట్ ఆధారంగా ఇతను



విజయవాడ నుండి భద్రాచలం రోడ్డు వెళ్ళు రైలు బడిలో ప్రయాణం చేస్తూ ప్రమాదవశాత్తు రైలుబండి నుండి జారిపడి మరణించినట్లు తెలుస్తుంది. ఈ వ్యక్తి శవాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీ రూమ్ నందు గుర్తు పట్టుట కొరకు భద్రపరచడమైంది. మృతిన ఎత్తు 5.7, చామనఛాయ, నలుపు పింక్ కలర్ కలిగిన టీషర్టు బూడిద రంగు ఫ్యాంటు ధరించి ఉన్నాడు. ఈ ఫోటోలో గల వ్యక్తిని ఎవరైనా గుర్తించిన ఎడల ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలియపరచాలని తెలిపారు. ఖమ్మం రైల్వే ఎస్సై భాస్కర్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## క్యాలెండర్‌లు, డైరీలు పంపిణీ

కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ జాటోత్ జాయ్‌లూసీ ఆధ్వర్యంలో కామేపల్లి, రఘునాథపాలెం మండలాల పాస్టర్ ఫెలోషిప్ సభ్యులకు షోలోమ్ ప్రార్ధన మందిరంలో సోమవారం నూతన సంవత్సరంను పురస్కరించుకుని రూపొందించిన డైరీలు, క్యాలెండర్‌లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు



నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.పాస్టర్లు రమేష్, శ్యాంసుందర్, డేవిడ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కోడి పందెం స్థావరంపై పోలీసుల దాడులు

పెనుబల్లి, జనవరి 9, ప్రభాతవార్త

మండల పరిధిలోని మర్లకుంట గ్రామశివారులోని పంట పొలాలలో కోడిపందాలు నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు వియం. బంజర్ ఎస్సై సూరజ్ తన సిబ్బందితో కోడిపందాల స్థావరంపై దాడులు నిర్వహించి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా తిరువూరు పట్టణం రాజుపేటకు చెందిన వారని తెలిసింది. వారి వద్ద నుడి 2 కోడి పుంజులు, 2 కోడి కత్తులు, రూ. 10,110/-ల నగదు స్వాధీనపరచుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సూరజ్ తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ఎర్రుపాలెం, జనవరి 9, ప్రభాతవార్త :





ఎర్రుపాలెం మండల కేంద్రంలో విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. ఎస్సై ఎం సురేష్ తెలిపిన వివరాల ప్రకారం, ఎర్రుపాలెం ఎస్సీ కాలనీకి చెందిన కోట సతీష్ (28) ఆనందరావు(38) తన వృత్తి నిమిత్తం రెమిడిచర్ల గ్రామానికి చెందిన చెరుకుమల్లి సాంబయ్య ఎర్రుపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి సీలింగ్ పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంట్ తీగలు తగలడంతో విద్యుత్ షాక్‌కి గురి అయ్యి అక్కడికక్కడే మరణించాడన్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిరకు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్



వైరా, జనవరి09,ప్రభాతవార్త:

వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సోమవరం గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులైన కావ్య, సత్యంలను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో దొంతబోయిన వెంకటేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొల్లి నాగేశ్వరరావు, కొత్తా వెంకటేశ్వరరావు, దొంతెబోయిన గోపి, పుప్పాల అనంతరామయ్య, నల్గొండ నాని, రంగా సత్యనారాయణ, వల్లెపు రాము, బత్తుల వెంకటేష్, కొమ్ము సైదులు, వెంకన్న, నల్లమోతు లక్ష్మీనారాయణ, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.నోట్ పోటో కలదు

## మోటార్ సైకిల్ ఫల్టీ- ఒకరికి తీవ్ర గాయాలు

కామేపల్లి, ప్రభాతవార్త:



మోటార్ సైకిల్ ఫల్టీ కొట్టడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం కొత్త లింగాల లక్ష్మీ ఫంక్షన్ హాల్ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు స్ధానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.సాతానిగూడెం గ్రామానికి చెందిన సీతయ్య లింగాల నుండి సాతానిగూడెంకు మోటార్ సైకిల్‌పై వెళ్లుతుండగా రహదారిపై పడి ఉన్న రాయిని తప్పించబోయి అదుపుతప్పి ఫల్టీ కొట్టింది.దీంతో తీవ్రంగా ఆయన గాయపడ్డారు.గాయపడిన అతన్ని చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు స్ధానికులు తరలించారు.




# డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించండి

## -జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

## అందజేసిన బాధిత కుటుంబాలు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో మనుబోతుల చెరువు కాలనీ వద్ద 2017లో డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మాణం కొరకు స్థల సేకరణ చేసే సందర్భంగా ఖాళీ చేయించిన 15 కుటుంబాల వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని సోమవారం సీపీయం ఆధ్వర్యంలో బాధితులు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. భద్రాచలం పట్టణంలో మనుబోతుల చెరువు కాలనీలో ప్రస్తుతం నిర్మాణం జరుగుతున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మాణం కొరకు అక్కడ గత 35 సంవత్సరాలుగా నివాసముంటున్న 15 పేద కుటుంబాల వారిని ఆనాటి అధికారులు ఖాళీ చేయించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు పూర్తి అయ్యాక మీకు కేటాయిస్తామని ఆనాటి



శాసనసభ్యులు సున్నం రాజయ్య, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీహనుమంతు, ఆర్డీవో శ్రీమన్నారాయణరెడ్డి, ఎమ్మార్వో రామకృష్ణ, ఐటిడిఏ ఈఈ శంకర్‌రావుల సమక్షంలో బాధితులకు హామీ ఇచ్చారని, ఆ 15 కుటుంబాల వారు ఆనాటి నుండి అద్దె ఇండ్లలో నివాసం ఉంటూ వేలకు వేలు అద్దెలు చెల్లిస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. వారి హామీతో పక్కా ఇండ్లు సైతం తొలగించడానికి అంగీకరించడంతో వాటిని తొలగించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మాణం ప్రారంభించారని, నేడు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు నిర్మాణం పూర్తి కావచ్చిన సందర్భంగా అధికారులకు అనేకమార్లు వినతిపత్రం అందించినా స్పందించకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారని, కావున నష్టపోయిన 15 కుటుంబాల వారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయించిన తరువాతనే ఇతరులకు కేటాయింపు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అనుదీప్ .. స్థానిక అధికారులతో విచారణ జరిపించి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కేటాయింపు చేస్తామని హామీ ఇచ్చారు. సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సున్నం గంగా, పట్టణ కమిటీ సభ్యులు లక్ష్మీకాంత, బాధితులు హిమాంబీ, బంటు వెంకటేశ్వర్లు, బంటు రాణి, సావిత్రి, నాగమణి, సుమంతరాజు, టి.లక్ష్మి, జీ.శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## నిరభ్యంతర పత్రాలు ఇవ్వడానికి అంగీకరించిన ప్రాజెక్టు అధికారి -టిపిటీఎఫ్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



గత నాలుగు నెలల నుండి గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉన్నత విద్యాభ్యాసం కొరకు విద్యార్హతల గురించి నిరభ్యంతర పత్రాలు (ఎన్‌వోసీ)ల కొరకు దరఖాస్తులు సమర్పించగా అనేక ప్రాతిపదికల అనంతరం సోమవారం ప్రాజెక్టు అధికారి సదరు నిరభ్యంతర పత్రాలను ఇవ్వడానికి అంగీకరించారని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాజు, జే.హరిలాల్, ఉపాధ్యాయ దర్శిని, సంపాదకులు మునిగడప రామాచారి తెలిపారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 ప్రకారం వచ్చే సంవత్సరం నుండి బీఈడీ కోర్సు నాలుగు సంవత్సరాల వరకు పెంచబడుతుందని, బీఈడీ విద్యార్హతలు ఈ ఉపాధ్యాయులు పొందలేకపోయినట్లు అయితే అప్రయత్న పదోన్నతులు, రెగ్యులర్ పదోన్నతులు పొందలేకపోతారని, అదేవిధంగా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల బ్యాచ్‌లో ఇదే చివరి బ్యాచ్ అని, ఇంకా బీఈడీకి వెళ్ళుటకు ఉపాధ్యాయులు తదుపరి లేరని వివరించడంతో పీవో ఎన్‌వోసీలు ఇవ్వడానికి అంగీకరించినట్లు వారు తెలిపారు. ఎన్‌వోసీలు జారీ చేయడం సంతోషకరమని, ప్రాజెక్టు అధికారికి పత్రికాముఖంగా కృతజ్ఞతలు తెలపడం జరుగుతుందని అన్నారు. ఈ సమస్య పరిష్కారంలో సహకరించిన ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యుడు రేగా కాంతారావు, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ.అశోక్‌కుమార్, రవీందర్, అదనపు ప్రధాన కార్యదర్శి పీ.నాగిరెడ్డి, కమీషనర్ కార్యాలయపు అధికారులకు, ఉపసంచాలకుల గిరిజన సంక్షేమ శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



శ్రీ సర్వసతీ శిశు మందిర్ బూర్గంపహాడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి ఎల్.స్వర్ణలత, రెండవ బహుమతి కే.స్పందన, మూడవ బహుమతి సుప్రజ లకు బహుమతులు అందజేశారు. ఈ బహుమతులకి సహకరించిన ఒరుగంటి సురేష్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొన్న వారందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథులుగా కేతనపల్లి ప్రవీణ్, భవాని, మేడూరి సూర్యకుమారి, నాగజ్యోతి, అచార్యులు, విద్యార్థులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత కంఠస్థ పోటీలు విజయవంతం

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో గల శివాలయ మందిరం నందు భగవద్గీత కంఠస్థ పోటీలను నిర్వహించారు. ఈ కంఠస్థ పోటీలలో వివిధ ప్రాంతాల నుండి అనేక మంది విద్యార్థులు పోటీ పడగా భద్రాచలం పట్టణానికి చెందిన పద్మనాభుని శ్రీనివాస్, గీతల కుమారుడు ప్రథమ స్థానం సంపాదించాడు. ఈ సందర్భంగా నిర్వాహకులు బహుమతిని, ప్రశంసాపత్రంను అందజేశారు.

## కహల్ అనాథాశ్రమానికి బియ్యం వితరణ

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మారాయిగూడెం గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు షేక్.అజీజ్ కుమారుడు షేక్.సమీర్ యొక్క పుట్టినరోజు వేడుకలను భద్రాచలం పట్టణంలోని కహల్ అనాథ పిల్లల ఆశ్రమంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. డాక్టర్ అక్కినేని లోకేష్ చేతుల మీదుగా పిల్లలకు కేక్, పండ్లు, స్వీట్స్, 50 కేజీల బియ్యాన్ని ఆశ్రమంలోని పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అక్కినేని లోకేష్ మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులు అజీజ్ యొక్క కుమారుడి జన్మదిన వేడుకలను అనాథ పిల్లల ఆశ్రమంలో జరుపుకున్నందుకు, బియ్యాన్ని వితరణగా ఇచ్చినందుకు అభినందించారు. అలాగే షేక్.అజీజ్ మాట్లాడుతూ.. మా కుమారుడి జన్మదిన వేడుకలు ఇలా పిల్లల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి, ఆశ్రమ నిర్వాహకులు వేణు తదితరులు పాల్గొన్నారు.

## స్వరాజ్య పాదయాత్రను విజయవంతం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దళిత శక్తి ప్రోగ్రాం వ్యవస్థాపక అధ్యక్షుడు డా.విశారదన్ మహరాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర దుమ్ముగూడెం మండలంలో రానున్న సందర్భంగా ఆ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కో.ఆర్డినేటర్ సతీష్ మహరాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం లక్ష్మీనగరం గ్రామంలో జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. ఎస్సీ, ఎస్టీ, బీసీల ఐక్యత స్వరాజ్య స్థాపన కోసం గత మార్చి 15వ తేదీన డా.విశారదన్ మహరాజ్ చేపట్టిన 10వేల కిలోమీటర్ల స్వరాజ్యపాదయాత్ర 7 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకుని సోమవారం దుమ్ముగూడెం మండలంలోకి ప్రవేశిస్తుందని, మూడు రోజుల పాటు దుమ్ముగూడెం మండలంలో జరిగే స్వరాజ్య పాదయాత్రలో దుమ్ముగూడెం మండలానికి చెందిన ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత శక్తి మండల కో.ఆర్డినేటర్ చంటిమహరాజ్, క్రాంతిమహరాజ్, వెంకటేశ్వర్లు మహరాజ్, నాగరాజు మహరాజ్, ప్రశాంత్ మహరాజ్, నవీన్‌మహరాజ్, వినోద్‌మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిజేపీదే అధికారం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో బిజేపీదే అధికారమని భారతీయ జనతా పార్టీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి జెట్టి వెంకటరాజు, ఆ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్‌లు అన్నారు. సోమవారం దుమ్ముగూడెం మండల బిజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశం సీతారాంపురం గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. వచ్చే 10 రోజుల్లో ఉభయ రాష్ట్రాలలో ఊహించని పరిణామాలు జరగబోతున్నాయని, అనేకమంది వివిధ పార్టీల ముఖ్య నాయకులు, బిజేపీలో చేరనున్నారని వారన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌లతో విసిగిపోయిన ప్రజలు వచ్చే ఎన్నికల్లో బిజేపీకే పట్టం కట్టనున్నారని వారు తెలిపారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడడంలో బిజేపీ ముందుంటుందని, అందుకే ప్రజలు బిజేపీని ఆదరిస్తుందని వారు గుర్తుచేశారు. ఇటీవల ఖమ్మం జిల్లా తల్లాడలో ఒక క్రిస్టియన్ మహిళ ఎస్సీ సర్టిఫికెట్‌తో చెలామణి అవుతుండగా ఆ సర్టిఫికేట్‌ను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ రద్దు చేయడాన్ని వారు అభినందించారు. మిగతా అధికారులు కూడా అదేవిధంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో దార్ల వెంకన్న, తెల్లం వసంతరావు, మడకం గంగరాజు, కుర్సం చలపతిరావు, శ్రీను, నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా పాజిటివ్ వచ్చిన గ్రామంలో వైద్యశిబిరం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఛత్తీస్‌ఘడ్ సరిహద్దు గ్రామమైన వలస గొత్తికోయ గ్రామం గద్దమడుగు గ్రామంలో మలేరియా సిబ్బంది సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇటీవల ఆ గ్రామానికి చెందిన మడకం జోగమ్మ అనే మహిళకు మలేరియా పాజిటివ్‌గా నిర్ధారణ కాగా ఆమె కుటుంబానికి చెందిన అందరికీ మలేరియా అధికారులు వైద్యచికిత్సలు అందించారు. కాగా మలేరియా వచ్చిన గ్రామంలో పోకల్ స్ప్రేను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 50 మందికి వైద్యపరీక్షలు నిర్వహించగా ఇద్దరు జ్వర పీడితులకు రక్తపీతలు సేకరించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్‌యూనిట్ అధికారి హనుమంత్, హెచ్.ఎస్.సాగర్, హెచ్‌ఏయం నర్సింహారావు, ఏఎన్ఎం లక్ష్మీ, పలువురు ఆశాలు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్: వాసిరెడ్డి



<u>మధిర, జనవరి 9, ప్రభాతవార్త :</u>

తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలు దిశల దాటి చెప్పిన మహా నాయకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా॥ వాసిరెడ్డి రామనాథం సోమవారం పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ముక్య మంత్రిగా రాష్ట్ర బాధ్యతలును చేపట్టిన శుభదినాన్ని గుర్తు చేసుకుంటూ పార్టీ పట్టణ అధ్యక్షులు మల్లాది హన్మంతరావు ఆధ్వర్యంలో కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వాసిరడ్డెి రామనాదంతో పాటు నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాసిరెడ్డి మాట్లాడుతూ.... ఆంధ్ర రాష్ట్రంలో ప్రభంజనాన్ని సృష్టించి తెలుగు వారి ఆత్మ గౌరవం కాపాడే దిశగా పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పాలన అందించేందుకు ముఖ్యమంత్రిగా 40ఏళ్ల క్రితం ఎన్టీఆర్ బాధ్యతలు చేపట్టారని పేర్కొన్నారు. ఆయన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కీలకపాత్ర పోషించారన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు రాజకీయాలలో సముచిత న్యాయం కల్పించడంలో ఆయన పాలనలోనే సాధ్యమైందన్నారు. పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు చేసి రాజ్యాంగబద్దంగా అమలు చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకంగా నిర్వహించిన ఆయన పాలన నేటి ప్రభుత్వాలకు స్పూర్తిగా నిలవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుల్లారావు, పట్టణ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, అనుములు సతీష్, మైనిడి జగన్మోహన్‌రావు, తిమ్మినేని రామారావు, మేడ వెంకటేశ్వరరావు, వంగాల రామకోటి, మేడేపల్లి రాణి, రత్నకుమారి, వాసిరెడ్డి ప్రకాష్‌రావు, పాశం రామనాథం, కోనేరు రాణి, పోతినేని వరమ్మ, చౌదరి, రామ్మోన్‌రావు, నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.




# మన ఊరు - మన బడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



<u>కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:</u>

మన ఊరు - మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించి వేగవంతంగా పూర్తి చేయాలని మండల విద్యాశాఖాధికారి కె. వెంకటేశ్వర్లు కోరారు. కామేపల్లి మండలం గరిడేపల్లి పాఠశాలలో జరుగుతున్న పనులను సోమవారం పరిశీలించారు. వంటగది నిర్మాణం, పంపు, విద్యుదీకరణ పనులలో నాణ్యతను పరిశీలించారు. అదే విధంగా పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్ధుల ప్రగతిని అడిగితెలుసుకున్నారు. ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరావత్ రాంజీ నాయక్, మాజీ సర్పంచ్ బోడా రంజీ, ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దేవసింగ్, బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# వీరయ్య కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు, ప్రజాప్రతినిధులు



<u>కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:</u>

కామేపల్లి మండల సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు దుంపటి వీరయ్య మాతృమూర్తి దుంపటి భద్రమ్మ (80) సోమవారం మృతి చెందారు. ఆమె మృతదేహంపై సీపీఐ పార్టీ జెండా కప్పి ఆ పార్టీ మండల నాయకులు బండి శ్రీను, కన్నమాల వెంకటేశ్వర్లు, ఎస్ఎంసి చైర్మన్ అమిరిబోయిన తిరుపయ్య, దుంపటి ఉపేందర్ నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. అదే విధంగా బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు అంతోటి అచ్చయ్య, సర్పంచ్ అజ్మీర రాందాసు నాయక్, ఎంపీటీసీ అజ్మీర విజయలక్ష్మీరాజు, గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, మొండ్రు పుల్లయ్య, ముప్పల రాము, గండమాల రమేష్, ఆరుద్ర బ్రహ్మం, గుడివాడ శ్రీను, బొందల వీరభద్రంలు పరామర్శించారు. పార్థివదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు



<u>కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:</u>

మండల కేంద్రమైన కామేపల్లిలో సోమవారం జరిగిన వివాహ వేడుకల్లో డీసీసీబీ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. నూతన వధూవరులు మాగునూరి మురళి ఎస్తేర్ రాణిలను ఆశీర్వదించారు. వధూవరుల కుటుంబీకులు, బంధువులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయపక్షాల శ్రేణులు, క్రైస్తవ సోదరులు ఘనంగా జరిగిన ఈ వేడుకలలో విరివిగా పాల్గొన్నారు.

# వరిలో అగ్గి తెగులు నివారణపై అవగాహన

### జింకు లోప నివారణకు పిచికారి చేయాలి

<u>కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:</u>

కామేపల్లి గ్రామంలో యాసంగి వరి నారుమడులను మండల వ్యవసాయ అధికారి బి. తారాదేవి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశించి నారుమడిలోనే సస్యరక్షణ చర్యలపై రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో నారుమళ్ళలోళ్ళ అగ్గి తెగులు ఆశించే అవకాశం కలదని దాని నివారణకు ట్రైసైక్లోజోక్లోల్+మాంకోజెబ్ 2.5గ్రా. లేదా ఐసోప్రొథయోలెన్ 1.5 మి.లీ. లేదా కాసుగామైసిన్ 2.5మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని, నారుమడిలో సస్యరక్షణకు గాను నారు పీకే 7-10రోజుల ముందు కారోఫ్బ్యూరాన్ 3జి 800గ్రా.లు ఒక ఎకరానికి సరిపోయే నారుమడిలో వేయాలని, వరిలో జింకు లోప నివారణకు లీటరు నీటికి 2గ్రా.



జింకు సల్ఫేట్ మందును కలిపి పిచికారి చేయాలని, చౌడు నేలల్లో జింకు పిచికారి తప్పనిసరిగా చేయాలని, వరి నాటిన 3 -5రోజులలోపు ఎకరానికి బ్యూటాక్లోర్కె 1-15లీ. లేదా ప్రెటీలాక్లోర్కో 500-600మి.లీ. లేదా ఆక్సా డయార్జిల్టి 35-40గ్రా. లేదా టెన్‌సల్ఫ్యూరాన్ మిథైల్+ప్రెటిలాక్లోర్కె 4కిలోలు లేదా పైరజోసుల్ఫ్యూరాన్ ఈథైల్+ప్రెటిలాక్లోర్కో 4కిలోలు, నాటిన 8-10రోజులలోపు పైరజోసుల్ఫ్యూరాన్ ఇథైల్ 806100గ్రా. 20కిలోల ఇసుకలో కలిపి చల్లుకోవాలి. వరి వెదజల్లినల్లి 15 నుండి 20రోజులకు ఇసుకలో కలిపి చల్లుకోవాలని, వరి వెదజల్లినల్లి 15నుండి 20రోజలుకు వెడల్పాకు, తుంగజాతి కలుపు ని ఎ ా ం ణ ऽ ం ట్రాయూపామెన్+ఇథాక్సీ సుల్ఫ్యూరాన్ 90గ్రా. ఎకరాకు పిచికారి చేసుకోవాలని, వరి నాటిన 15 నుండి 20రోజుల మధ్య గడ్డి జాతి, వెడల్పాకు కలుపు నివారణకు ఉధృతిని బట్టి బిస్ పైరిబాక్ సోడియం 100-120మి.లీ. ఎకరాకు పిచికారి చేసుకోవాలని కోరారు. నాటిన 25-30 రోజుల మధ్య వెడల్పాకు కలుపు నివారణకు 2,4-డి , సోడియం సాల్ట్ 400ల్ట్ గ్రా. మందును ఎకరాకు పిచికారి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రమేషన, అర్జున్, నవీన్, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### 12న బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించనున్న సీఎం

<u>కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:</u>

జిల్లా పర్యటనలో భాగంగా ఈ నెల 12వ తేదీన బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు, పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు తెలిపారు. నిర్మాణం పూర్తి అయిన ఈ కార్యాలయాన్ని సీఎం చేతుల మీదుగా అట్టహాసంగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

# ఇంటర్ విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేయాలి

<u>ఖమ్మం విద్యావిబాగం, జనవరి 9, ప్రభాతవార్త</u>

ఓ విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జరిగి 24గంటలు గడుస్తున్న కూడా శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సౌద క్యాంపస్ యాజమాన్యంపై ఏలాంటి చర్యలు తీసుకోలేదని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అదికారి రవిబాబును తక్షణమే సస్పెండన చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యు ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదుట విద్యార్థులు దర్నాకు దిగారు. ఖమ్మం నగరంలో ఆదివారం శ్రీ చైతన్య విద్యా సంస్థ సద క్యాంప్‌సలో 3వ అంతస్తు నుండి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన చైతన్యకు మెరుగైన వైద్యం అందించాలనీ డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో కార్పొరేట్ విద్య సంస్థలకు కొమ్ము కాస్తున్న డీఐఈవో రవిబాబుని తక్షణమే సస్పెండ్ చేయాలని, విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి కారణమైన శ్రీ చైతన్య సౌద కాంప్లెక్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విద్యా సంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాడ్ చేస్తూ ఖమ్మం డివిజన్ ప్రతినిధి బృందం అదనపు కలెక్టర్ స్నేహలతకి వినతిప్రతం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి వడ్లమూడి సతీష్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి లక్ష్మణ్‌లు మాట్లాడుతూ.... గాయపడిన విద్యార్థిని చైతన్యకి మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం నగరంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థల కొమ్ము కాస్తున్న డీఏఈవో రవిబాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దనార్దనే పరమవధిగా, మార్కులు, ర్యాంకులు కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకొచ్చి నిబంధనలకు విరుద్దంగా ప్రతి రోజు పరీక్షలు నిర్వహించి పసి మెదడులను చిదిమోస్తూ, ఆత్మహత్యల వైపు పురిగొల్లుతున్న తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థలను రద్దు చేసి , ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని ఆరోపించారు. శ్రీ చైతన్య కళాశాలకు చెందిన విద్యార్థినికి వైద్య ఖర్చులు కాలేజీ యాజమాన్యమే పూర్తిగా భరించి, ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి వడ్లమూడి సతీష్, డీవిజన్ కార్యదర్శి లక్ష్మణన, నగర కమిటీ కార్యదర్శి కరుణ్, నాయకులు శ్రీకాంత్, మల్సూర్ పాల్గొన్నారు.




## ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైన విద్యార్థులను అభినందించిన హెచ్‌ఎం

చంద్రుగొండ, జనవరి 9 - ప్రభాతవార్త:



ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపిక అయిన చంద్రుగొండ మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులను కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో అభినందించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ ప్రతిభను వెలికితీసి వారిని బాల శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక మండలి ప్రతీ ఏటా దేశంలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఈ అవార్డులను అందిస్తుందని అన్నారు. ఈ అవార్డుకు ఎంపికైన విద్యార్థులకు రూ.10 వేల చొప్పున నగదును అందించి ప్రాజెక్టులను రూకల్పన చేపిస్తుందని, చంద్రుగొండ మండలం నుంచి కనకం నాగశరణ్య (7వ తరగతి యూపీఎస్ సీతయ్యగూడెం), కొట్టే ఆదిత్య (9వ తరగతి, జెడ్పీహెచ్‌ఎస్ చంద్రుగొండ), పల్లపు అనీల్ (9వ తరగతి, మద్దుకూరు హైస్కూల్)లు ఎంపికయ్యారు. వీరిని సీతాయిగూడెం స్కూల్ హెచ్‌ఎం ఆరీఫ్‌హుస్సేన్, మద్దుకూరు హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఇన్‌స్పైర్ గైడ్ టీచర్లు గోపాలకృష్ణ, వాజీద్, మంజుశ్రీ, శకుంతల, ఉపాధ్యాయులు అభినందించారు.

## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రం అందుకున్న ఖాసీం

పాల్వంచ, జనవరి 9 - ప్రభాతవార్త:

దశమ వార్షికోత్సవం సందర్భంగా భద్రాచలంలో 111 మంది గాయనీ గాయకులతో స్వర నీరాజనం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పాటల ప్రోగ్రాంలో పాల్వంచకు చెందిన ఖాసీం సీనియర్ ఎన్‌టీఆర్



నటించిన మేజర్ చంద్రకాంత్ సినిమాలోని పుణ్యభూమి నాదేశం నమో నమామి అనే పాటను పాడారు. ఆయన పాడిన పాటకు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతుల మీదుగా షీల్డ్, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రశంసా పత్రం తీసుకున్నారు. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో పాటడం చాలా సంతోషంగా ఉందని ఖాసీం అన్నారు.

## డబుల్‌బెడ్‌రూం ఇళ్లను ఖాళీ చేయించిన అధికారులు

చంద్రుగొండ, జనవరి 9 - ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని తుంగారం రెవెన్యూ పరిధిలో నూతనంగా నిర్మించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను ఆక్రమించుకొని నివాసం ఉంటున్న ముగ్గురిని రెవెన్యూ అధికారులు సోమవారం ఖాళీ చేయించారు. పోలీసుల సహాయంతో నాయబ్ తహసీల్దార్ ప్రసన్న, ఆర్ఐ ముత్తయ్యలు తమ సిబ్బందితో కలిసి ఇండ్లను ఆక్రమించుకొని ఉంటున్న ఆళ్ల పద్మ, గుగులోత్ అనసూర్య, బానోత్ నాగమణిలతో ఖాళీ చేయించి ఇండ్లకు తాళం వేశారు.

# హేమచంద్రాపురంలో అక్రమ వెంచర్లు

- అనధికారికంగానే అమ్మకాలు
- ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న రియల్టర్లు
- చోద్యం చూస్తున్న అధికారులు

లక్ష్మీదేవిపల్లి, జనవరి 9 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంగా భద్రాద్రి కొత్తగూడెం ఏర్పాటు కావడంతో పరిసర పంచాయతీలు, మండలాల్లోని భూముల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. అసలు ఎలాంటి అనుమతులు లేకుండానే దర్జాగా వెంచర్లను ఏర్పాటు చేసుకొని మరి అమ్మకాలు చేస్తున్నా అధికారులు మాత్రం చూసీ చూడనట్లుగానే వ్యవహరిస్తున్నారు. జిల్లా కేంద్రానికి అతి చేరువలో ఉన్న హేమచంద్రాపురం గ్రామంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌ని ఏర్పాటు చేశారు. అదే విధంగా బైపాస్‌రోడ్డు కూడా ఏర్పాటు కావడంతో ఇక ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో రైతుల వద్ద నుంచి ఎంతోకొంత డబ్బులు పడేసి ఆ భూములను చదును చేసుకొని వెంచర్లు ఏర్పాటు చేసుకొని ప్లాట్లుగా అమ్ముకుంటున్నారు. తమ వద్ద అన్ని పత్రాలు ఉన్నాయని, అనుమతులు కూడా తీసుకున్నామంటూ చెప్పి మరి అమాయకులైన ప్రజలను మోసం చేస్తున్నారు. అయితే పంచాయతీ తరపున కానీ, రెవెన్యూ పరంగా కానీ ఎలాంటి అనుమతులు లేకపోయినా పాల్వంచకు చెందిన ఓ రియల్టర్ దర్జాగా అక్రమ వెంచర్లను విక్రయిస్తున్నాడు. అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ, మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీవో శ్రీనివాసరావును వివరణ కోరగా... ఈ విషయం గురించి తమకు తెలియదని, పూర్తి స్థాయిలో విచారణ జరిపి వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## రుద్రంపూర్ పిల్టర్‌బెడ్ ఉద్యోగులను కలిసి వారి సమస్యలపై చర్చించిన రజాక్

కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ రుద్రంపూర్ పిల్టర్‌బెడ్‌ను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సోమవారం సందర్శించి అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను కలుసుకొని వారు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్చించారు. అక్కడ పనిచేస్తున్న పంప్ ఆపరేటర్లు, జనరల్ మజ్దూర్లు, వాల్వ్ ఆపరేటర్లు యాక్టింగ్‌లకు సంబంధించిన ప్లేడేలు, షిఫ్టుల గురించి వివిధరకాల సమస్యలను ఉద్యోగులు వివరించారు. వారి సమస్యలన్నింటిపై అదికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట పిట్ సెక్రటరీ శనిగరపు కుమార్, ఫిల్టర్‌బెడ్ ఇంచార్జి గుబ్బల భాస్కర్, వెజ్జాల శ్రీనివాస్, ఎం.కొమరయ్య, కొండల్, రహీంపాషా, వెంకటేశ్వరరావు, కరుణాకర్, లెనిన్‌బాబు, మంగ రమేష్, శ్రీపాల్‌రెడ్డి, జయరాజు, దశరథ్, మల్లికార్జున్, నాగేశ్వరరావు, రాజేందర్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## జీఎస్‌ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

- సెల్ఫీ విత్ రంగోలి నినాదంతో వినూత్న కార్యక్రమం

లక్ష్మీదేవిపల్లి, జనవరి 9 - ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డాక్టర్ జీఎస్‌ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ముగ్గుతో సెల్ఫీ తీసి పంపండి... బంగారం గెలుచుకోండి అనే నినాదంతో వినూత్న రీతిలో ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. మొదటి బహుమతి ఒక బంగారు నాణెం, రెండో బహుమతి 50 మందికి 10 గ్రాముల వెండి నాణెలు, ఇంకా వందకు పైగా కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. జనవరి 13, 14, 15 తేదీల్లో మీ ఇంటి ముందు, మీరు వేసిన ముగ్గుతో ఒక సెల్ఫీ ఫోటో కానీ, చిన్న వీడియో కానీ తీసి మీ పేరు, ఊరు మండలంతో 9504006999, 9000086767, 9000037676 నంబర్లకు పంపాలని కోరారు. ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా బహుమతి ప్రధానం ఉంటుందని, జిల్లా వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు కోరారు.




## తొలితరం విద్యాజ్యోతి ఫాతిమా

- సీనియర్ జర్నలిస్ట్ ఎండీ ఉస్మాన్‌ఖాన్

ములకలపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :



అట్టడుగు మహిళల విద్యాభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేసిన తొలితరం మైనారిటీ విద్యావేత్త విద్యాజ్యోతి ఫాతిమా అని సీనియర్ జర్నలిస్ట్ ఎండీ ఉస్మాన్‌ఖాన్ అన్నారు. సోమవారం జగన్నాథపురంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... శూద్రులు చదువుకోకూడదని మనువాదులు ఎన్నిఆటంకాలు సృష్టించినా ఫాతిమా, సావిత్రి ఏ మాత్రం భయపడకుండా వారిని ఎదిరించి బహుజనులందరిని చైతన్యపరిచి, వారికి అక్షర జ్ఞానం ప్రసాదించారన్నారు. అనేక దశాబ్ధాల పోరాటం తరువాత సావిత్రిబాయి పూలేకు తగిన గుర్తింపు లబించిందన్నారు. ఇప్పుడిప్పుడే ఆలోచనపరులు చరిత్రను గుర్తించగల్గుతున్నారని అన్నారు. ఈనాడు బహుజనులు విద్యాపరంగా అంతో ఇంతో ముందడుగు వేస్తున్నారంటే అది సావిత్రిబాయి, ఫాతిమా షేక్‌ల పుణ్యమేనని అందరు గుర్తుంచుకోవాలన్నారు.

9ఎంకేపీ2

## రవీందర్ ఆశయాలను సాధిద్దాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య

ములకలపల్లి, జనవరి 9 ప్రభాతవార్త :

మండలంలో అనేక పోరాటాలు చేసిన అమరజీవి కామ్రేడ్ తానం రవీందర్ ఆశయాలను సాధించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని చౌటిగూడెం గ్రామంలో రవీందర్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. పోడు భూముల పోరాటాలల్లో జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. కరోనా సమయంలో పేదలకు అందుబాటులో ఉండి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారన్నారు. మతతత్వ బీజేపి ప్రభుత్వం, ప్రభుత్వ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు దారదత్తం చేస్తూ సంపదను దోచుకుంటుందన్నరు. బీజేపి ప్రభుత్వంపై ఉద్యమాలు, పోరాటాలు ఉధృతం చేయాలని కార్యకర్తలకుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, తానం రాంబాబు, నిమ్మల మధు, రావూజ, పొడియం వెంకటేశ్వర్లు, గౌరి నాగేశ్వరరావు, గోపగాని లక్ష్మీనరసయ్య, వర్సా శ్రీరాములు, గడ్డం వెంకటేశ్వర్లు, తానం వంశీ, సున్నం శ్రీను, పులి వెంకటేశ్వర్లు, కుర్సం ముత్యాలు, కోండ్రు రాఘవయ్య, సున్నం నాగులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కేసీఆర్ పర్యటనను జయప్రదం చేయండి

**- కార్యకర్తలకు పిలుపునిచ్చిన**

**ఎమ్మెల్యే వనమా**

*కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:*

ఈ నెల 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జిల్లా పర్యటనకు వస్తున్నందున తగిన ఏర్పాట్లు చేయాలని, సీఎం పర్యటనను జయప్రదం చేయాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం క్లబ్‌లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అందరి ఆశాజ్యోతి, తెలంగాణ ముద్దుబిడ్డ సీఎం కేసీఆర్ పర్యటనకు భారీగా తరలి రావాలని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని అన్నారు. ఈకార్యక్రమంలో వనమా రాఘవేందర్‌రావు, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు,



డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, ఎంపీపీ భూక్యా సోనా, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, ఉర్దూఘర్ చైర్మన్ అన్వర్‌పాషా, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కూచిపూడి జగన్, కాంపెల్లి కనకేష్, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు జరీనాబీ కు ఫాతిమా పురస్కారం

*కొత్తగూడెం టౌన్, జనవరి 9 - ప్రభాతవార్త:*

భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా 192వ జయంతిని పురస్కరించుకొని సోమవారం జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్‌పాషా సమక్షంలో నిర్వహించారు. న్యూగొల్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం జరీనాబీని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అందనంతరం ఆయనర మాట్లాడుతూ... ముస్లింలకు భారతదేశంలో ఆధునిక విద్యను అందించడానికి పునాదులు వేసిన సంఘ సంస్కర్త ఫాతిమా షేక్ అని అన్నారు. ఏక్ జానీ పాషా, అయేషా నిసాన్, మదార్సా నిర్వాహకులు అయేషా, ఉపాధ్యాయులు షేక్ ఖాసీం ఖాన్, చంద్రనాగు, లావణ్య, భ్రమరాంబ తదితరులు పాల్గొన్నారు.



## నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఫాతిమా షేక్ జయంతి

*పాల్వంచ, జనవరి 9 - ప్రభాతవార్త:*



ఆధునిక భారత తొలి ముస్లీం ఉపాధ్యాయురాలు ఫాతిమాషేక్ జయంతిని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహజంచారు. మహాత్మా జ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడిచిన ఆధునిక భారత తొలి ముస్లీం ఉపాధ్యాయని అని, ఆమె నేటి తరం వారు ఆదర్శంగా తీసుకోవాలని పాల్వంచ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ చిన్నప్పయ్య అన్నారు. నేఆజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఫాతిమా 192వ జయంతి సందర్భంగా గుంటూరుకు చెందిన సయ్యాద్ నజీర్ అహ్మాద్ రచించిన ఫాతిమా షేక్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అహ్మాద్, సయ్యద్ అక్బర్, సయ్యాద్ అంజద్, స్టాలిన్, చారీ, ఫరూఖ్, బీఆర్ఎస్ నాయకులు ఎండీ మంజూర్, బొల్లం భాస్కర్, ఎండీ తాజుద్దీన్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అబ్రహాం, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సేవా సమితిలో మహిళల ఇక్కట్లు

*కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని సేవా సమితిలో అరకొర వసతులతో మహిళలు ఇక్కట్లు పడుతున్నారు. ఏరియా పరిధిలోని కార్మికులు, విశ్రాంత కార్మికుల, పరిసర, ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నటువంటి మహిళలు స్వయంకృషితో ఎదిగేలా వారిని తీర్చిదిద్దాలని సింగరేణి సేవా సమితి మహిళలకు కుట్లు, అల్లికలు శిక్షణ తరగతులు నిర్వహిస్తుంది. అయితే ఆసక్తి కలిగిన మహిళలు ఎక్కువ మంది శిక్షణ పొందేందుకు వస్తున్నారు. కానీ మహిళల సంఖ్యకు అనుగుణంగా కుట్టుమిషన్లు లేకపోవడంతో శిక్షణకు వచ్చిన వారంతా ఒకరి తరువాత ఒకరు ఆ మిషన్లపై టైలరింగ్ నేర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రుద్రంపూర్ సేవా సమితి, రామవరం సేవా సమితిల్లో కేవలం రెండు మిషన్ల చొప్పున మాత్రమే ఉన్నాయి. వాటిలో ఒకటి పనిచేయకపోవడంతో ఉన్న ఒక్క మిషన్‌పైనే టైలరింగ్ నేర్చుకోవాల్సి వస్తోంది. ఇలా ఒక్కో సెంటర్‌లో 30 నుంచి 40 మంది చొప్పున మహిళలు శిక్షణకు వస్తుంటే ఉన్న ఒక్క మిషన్‌పైన ఒకరి తరువాత మరొకరు నేర్చుకోవాలంటే ఒకసారి మిషన్‌పైన ఎక్కిన వారు మరలా తమవంతు రావాలంటే వారం వరకు వేచిచూడాల్సి వస్తోందని మహిళలు చెప్తున్నారు. ఇలా అయితే తమకు టైలరింగ్‌ను ఎలా నేర్చుకుంటామని చెప్తున్నారు. అధికారులు స్పందించి మహిళల శిక్షణకు అవసరమైన వసతులు కల్పించాలని పలువురు మహిళలు కోరుతున్నారు.

## నిరాహార దీక్షను జయప్రదం చేయండి

*పాల్వంచ, జనవరి 9 - ప్రభాతవార్త:*

యువతరం పార్టీ, క్లీన్ అండ్ గ్రీన్ ఎర్త్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే 48 గంటల నిరాహార దీక్షను జయప్రదం చేయాలని యువతరం పార్టీ మండల అధ్యక్షుడు దాసరి శివరామకృష్ణ కోరారు. పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు పాల్వంచ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకలని, వెంటనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. మంగళవారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగే ఈ నిరాహార దీక్షలకు మేధావులు, వ్యాపారస్తులు, రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థలు సంఘీభావం తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో భట్టు కృష్ణ, శ్యాం, కార్యకర్తలు పాల్గొన్నారు.







## ప్రభుత్వ భూమిని కబ్జాల నుంచి కాపాడాలి

*చుంచుపల్లి, జనవరి 9 - ప్రభాతవార్త:*



మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో జరుగుతున్న ప్రభుత్వ భూమిని కబ్జాల నుంచి కాపాడాలని పంచాయతీ ప్రజలు కోరారు. జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. పల్లె ప్రకృతి వనం కోసం కేటాయించిన ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా గుడిసెలు వేసి పక్కా ఇళ్ల నిర్మాణాలు చేయడానికి సైతం తెగబడుతున్నారని, అనేక మార్లు ఇంటి విషయమై గ్రామ సర్పంచ్, గ్రామస్తులు చుంచుపల్లి తహసీల్దార్, కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఎలాంటి యాక్షన్ తీసుకోలేదని, వెంటనే ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు కత్తి కృష్ణ, రూపేష్, క్రాంతి కుమార్ లోద్, హరి తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ సీఈవోను కలిసిన గద్దల

*పాల్వంచ, జనవరి 9 -ప్రభాతవార్త:*



జెడ్పీ సీఈవో మెరుగు విద్యలతను పాల్వంచ మండలం దంతెలబోర ఎస్సీ కాలనీ సర్పంచ్ గద్దల రమేస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన గ్రామ పంచాయతీల భవనాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, చెట్టుకింద కార్యకలాపాలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందని, పంచాయతీల్లో సీసీ రహదారులు నిర్మించాలని కోరారు.

## గోదావరి వరద బాధితులను తక్షణమే ఆదుకోవాలి

*కొత్తగూడెం టౌన్, జనవరి 9 - ప్రభాతవార్త:*

గోదావరి వరదల వల్ల సర్వం కోల్పోయి ఉండటానికి అనువైన ఇంటిని కూడా కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న నిరాశ్రయులైన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ధర్నాచౌక్ వద్ద 149 రోజులుగా దీక్ష చేస్తున్న బూర్గంపాడు మండలానికి చెందిన వరద ముంపు బాధితులను కలుసుకొని ఆమె మద్దతు తెలిపారు. సీఎం కేసీఆర్‌ప్రకటించిన విధంగానే రూ.వెయ్యి కోట్లప్యాకేజీని విడుదల చేసి డబుల్‌బెడ్‌రూం ఇళ్లను మంజూరు చేయాలని, బాధితులను ఆదుకోవాలని కోరారు. కందగట్ల సురేందర్, శ్రీలక్ష్మి, సత్తమ్మ, దివ్య పాల్గొన్నారు.



# అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్ టెస్ట్‌కు ధరఖాస్తులు ఆహ్వానం

**-సంబంధిత పోస్టర్‌లు, కరపత్రాలను ఆవిష్కరించిన ఐటిడిఏ పీవో**



*భద్రాచలం ప్రభాతవార్త:*

తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల బాలురు భద్రాచలంలో గిరిజన బాల, బాలికలకు తెలంగాణ గురుకులం అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌కు అర్హులైన విద్యార్థుల నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు కోరడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. సోమవారం తన ఛాంబర్‌లో తెలంగాణ గురుకులం అండర్ గ్రాడ్యుయేట్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ సంబంధించిన వాల్ పోస్టర్లు, కరపత్రాలు, కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2022, 2023లో ఇంటర్ పూర్తి చేసిన బాల, బాలికలు వార్షికాదాయం రెండు లక్షలకు మించకుండా ఉన్నవారు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులు చేసుకోవడానికి చివరి తేదీ 05 ఫిబ్రవరి 2023 వరకు చేసుకోవాలని, 05 మార్చ్ 2023 తేదీన ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. బీఎస్సీ(ఎంపీసీ అండ్ ఎంపీసీఎస్), బీఎస్సీ(బిజెడ్‌సి), బీకాం(కంప్యూటర్స్), బిఏ(హెచ్ఈపి), బిఎ(ఈపీపీ) కోర్సులకు ఈ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కామన్ టెస్ట్ ద్వారా కళాశాలలో సీట్లు సంపాధించిన విద్యార్థులకు కళాశాలలో ఉచిత వసతి, ఉచిత భోజన సదుపాయం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, క్యాలిక్యులేటర్ ఇవ్వడం జరుగుతుందని, ఉచితంగా కాస్మోటిక్ ఛార్జీలు, యూనిఫామ్, ట్రాలీబ్యాగ్స్, ప్లేట్లు, గ్లాసులు ఇవ్వబడునని పరీక్ష ఫీజు చెల్లించవలసిన అవసరం లేదని, అలాగే విద్యార్థులకు సెట్, నెట్, పీహెచ్డీ, అర్హత గల అధ్యాపకులచే విద్యాబోధన చేయించడం, డిజిటల్ క్లాస్ రూమ్ సదుపాయం, స్టేట్ యూనివర్సిటీ, సెంట్రల్ యూనివర్సిటీ, ప్రవేశాల కోసం ప్రతేయక కోచింగ్ ఇవ్వబడునని, ప్రభుత్వ ఉద్యోగం, స్వయం ఉపాధి కోసం శిక్షణ ఇవ్వబడునని, ఇంగ్లీష్ అనర్గళవగా మాట్లాడడానికి యూనిట్స్, 24/7 వైద్య సదుపాయం కలదని, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ సౌకర్యం అందుబాటులో ఉంటాయని ఆయన అన్నారు. కావున ఆసక్తిగల గిరిజన విద్యార్థులు వెబ్సైట్ ద్వారా తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, ఇంకా ఏమైనా వివరాల కొరకు 9550406691, 8790297518, 9705960583 ఫోన్ నెంబర్లకు సంప్రదించి తెలుసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వప్నకుమారి, వైస్ ప్రన్సిపాల్ మనీషా, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ సిహెచ్ ప్రమీల, అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ ఏ.స్వప్న, సీనియర్ లెక్చరర్ టి.తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ‘ ఎర్రమట్టి ’ దందా

**- అంతరించిపోతున్న అడవులు**

*ములకలపల్లి జనవరి 9 ప్రభాతవార్త :*

పేరు ఫారెస్టు నర్సరీలు తోలేది మాత్రం ప్రైవేట్ నర్సరీలకు తోలుకుంటు కొందరు అడవిశాఖ అధికారులు ఎద్దచ్చగా ఎర్రమట్టి దందా చేస్తూ సోమ్ము చేసుకుంటున్నారు. ఎర్రమట్టి ఇప్పుడున మార్కెట్‌ల్లో బంగారం కన్నా విలువైనదిగా మారింది. అందుకే కొందరు ఈ దందాను ఎంచుకున్నారు అనడానికి సందేహం లేదు. సోమవారం ములకలపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న అడవిలోని క్వారీ నుండి ఎర్రమట్టిని మామిడి నర్సరీలకు తోలుతున్నారు. ఎర్రమట్టి కోసం అక్కడున్న చేట్లన్ని గుట్టుచప్పుడు కాకుండా మాయం చేసి ఎర్రమట్టి క్వారీని ఎర్పాటు చేసుకున్నారు. ఇక్కడ నుంచే ములకలపల్లి ప్రాంతంలో ప్రైవేటు మామిడి నర్సరీలకు మట్టిని అమ్ముకుంటూ విలువైన అడవిని నామరూపాలు లేకుండా నాశనం చేస్తూన్నారు. మనుషులతో కాకుండా ఎకంగా జేసీబీల సహాయంతో పట్ట పగలే ఎర్రమట్టి తోలుతూ ఎదేశ్చగా అమ్ముకుంటున్నారు. ఎర్రమట్టి తోలకాలు జరుగుతున్నాయని విశ్వసనీయ సమాచారంతో తవ్వకాలు జరుగుతున్నా ప్రాంతానికి ప్రభాతవార్త రిపోర్టర్ వేళ్ళగా అక్కడ నుండి ట్రాక్టర్లు, జేసీబీలు పరారైయ్యాయి. ఈ విషయమై ఫారెస్టు రేంజర్ రవికిరణ్ ని ప్రభాతవార్త వివరణ కోరాగా…ఫారెస్టు నుండి మట్టి తోలడం వాస్తవమేనని. మా ఫారెస్టు నర్సరీకి మట్టి తోలే క్రమంలో మాకు తెలియకుండా ప్రైవేట్ మామిడి నర్సరీకి తోలేరు. తోలకాలు జరిపిన దానిని చూసి కేసు కట్టడం జరుగుతుందన్నారు.



# నిరుపేద కుటుంబానికి చేయూత

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9:*



మణుగూరు పట్టణానికి చెందిన ప్రసాద్ గిరి శంకర్ అనే వ్యక్తి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ చేయూత అందించింది. సోమవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంకర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సదరు బాధిత కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసింది. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్ఎస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, పట్టణ ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి నవీన్ పలువురు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*




భద్రాచలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం పట్టణ మహిళా కాంగ్రెస్ సమన్వయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమన్వయ సమావేశానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య హాజరై మాట్లాడుతూ .. దేశంలో మహిళలపై జరుగుతున్నటువంటి దుశ్చర్యలను అరికట్టడంలో ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, మహిళలపై జరుగుతన్న ఆకృత్యాలపై పెరిగిన గ్యాస్, నిత్యావసర సరుకుల ధరలపై కూడా మహిళా కాంగ్రెస్ తరుపున ఉద్యమించాలని మహిళా కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సరెళ్ళ నరేష్, టీపీసీసీ సభ్యుడు బుడగం శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ ఎల్ అధ్యక్షుడు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బలుసు నాగసతీష్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతాల రాజేశ్వరి, పందల సరిత, తుమ్మల రాణి, కుమారి, బొంత రమణ, ఎస్కె హసీనా, ఎస్కె వసీమా, సత్యవతి, విజయ, మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం..ఆలస్యం

**ఒక్కొక్కరికి ఐదు కిలోలే**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీలో ఆలస్యం జరుగుతుండటంతో ఆహార భద్రత కార్డుదారులు ఇబ్బంది పడుతున్నారు. ఎప్పటి నుంచి ఇస్తారో స్పష్టత లేక రోజు దుకాణాల చుట్టూ తిరుగుతున్నారు. పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించేల ప్రభుత్వం ప్రతినెలా రేషన్ దుకాణాల ద్వారా బియ్యాన్ని సరఫరా చేస్తున్నాయి. ఈ క్రమంలోనే కార్డుదారులకు కేంద్ర ప్రభుత్వం మరో ఏడాది (జనవరి 2023 నుంచి డిసెంబర్ వరకు) ఉచిత బియ్యం పంపిణీ చేస్తామంటూ తీపికబురు అందించింది. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 5 కిలోలే ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడంతో పేదకుటుంబాలు తీవ్ర నిరాశకు గురవుతున్నాయి. 2023 జనవరి నుంచి డిసెంబర్ వరకు యూనిట్‌కు ఐదు కిలోల చొప్పున బియ్యం ఉచితంగా అందుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పెంచకుండా 5 కిలోల చొప్పున బియ్యం ఇవ్వాలని నిర్ణయం తీసుకోవడంతో పేదల కుటుంబాల్లో అసంతృప్తి నెలకొంది. కేంద్ర ప్రభుత్వం

రెండేళ్లుగా గరీబ్‌కల్యాణ్ యేజనను అమలు చేస్తోంది. ఆహార భద్రత కర్డుల్లోని ప్రతీ లబ్దిదారుడికి 5 కిలోల చొప్పున ఉచిత బియ్యం కోటా కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం సైతం మరో 5 కిలోలు కలిపి 10 కిలోల చొప్పున అందిస్తూ వస్తుంది. ఉచిత బియ్యం కాల పరిమితి మార్చి 2022తో ముగియగా కేంద్రం మరోసారి డిసెంబర్ వరకు పొడిగించింది. ఏప్రిల్, మే, జూన్‌లో ఉచిత బియ్యం పంపిణీ జరగలేదు, రూపాయికి కిలో చొప్పున అందించారు. జూలై చివరలో నెలసరి కోటా పంపిణీ గడువు ముగియగానే యూనిట్‌కు 5 కిలోల చొప్పున ఉచితంగా అందించింది. ఆగస్టు నుంచి 10 కిలోల చొప్పున డిసెంబర్ వరకు పంపిణీ చేసింది.



**జిల్లాలో 2,94,75 రేషన్ కార్డులు**

జిల్లాలో 442 రేషన్ దుకాణాలు ఉండగా మొత్తం 2,94,75 రేషన్ కార్డులున్నాయి. ప్రభుత్వం ఇచ్చే ఉచిత బియ్యంతో ఆయా కుటుంబాల్లోని సభ్యులకు లబ్ది చేకూరుతుంది. సాదారణ పరిస్థితులు వేరు ఇప్పుడు పండుగ సిజన్ కావడంతో బంధువుల రాక పోకలు జరుగుతుంటాయని కాబట్టి పరిస్థితులు అర్థం చేసుకొని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే బాగుంటుందని లబ్దిదారులు కోరుతున్నారు.

**రాష్ట్రం తీసుకున్న నిర్ణయంతో**

కేంద్రం ఏడాది పాటు 5 కిలోల చొప్పున ఉచిత బియ్యం పంపిణీ చేసేందుకు నిర్ణయం తీసుకోగా రాష్ట్ర ప్రభుత్వం సైతం 5 కిలోలు ఇస్తే 10 కిలోలు వస్తాయని పేదలు అశపడ్డారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో యూనిట్‌కు 5 కిలోలే అందించాలని తాజాగా నిర్ణయం తీసుకోవడంతో పేద కుటుంబాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. గతంలో రూపాయికి కిలో చొప్పున ప్రతి వ్యక్తికి 6 కిలోలు రాగా ఇప్పుడు 5 కిలోలే వస్తే ఏం సరిపోతాయని పేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రేషన్ దుకాణాలకు యూనిట్‌కు 5 కిలోల చొప్పునే కోటా చేరింది.

**10 వ తేదీ నుంచి పంపీణీ**

**ంషన్ డీలర్ల సంఘం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కొడాలి వెంకటేశ్వరరావు**

రేషన్ దుకాణాలకు 5 కిలోల చొప్పునే కోటా వచ్చింది. ప్రభుత్వం నుంచి సైతం రేషన్ కార్డులోని ప్రతివ్యక్తికి 5 కిలోల ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఇంకా ఈపాస్‌లు ఓపేన్ కావడం లేదు. సాంకేతి కారణాలతోనే ఓపెన్ కావడం లేదని తెలుస్తుంది. మొదట 7వ తేదీ అన్నారు. ఇప్పుడు 10వ తేదీ నుంచి పంపిణీ చేయలని అంటున్నారు. అధికారులు ఆదేశాల మేరకే బియ్యం పంపిణీ చేస్తాం.

**మరో 5 కేజీలు ఇవ్వాలి**

**చందా పాపారావు తాటిగూడెం**

కేంద్రం 5 కిలోల చోప్పున మరో ఏడాది పాటు ఉచిత బియ్యం ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం రేషన్ పంపిణీని పెంచక పోవడం బాధాకరం. ఇప్పటికైనా ప్రభుత్వం పేదల దయనీయమైన పరిస్థితి దృష్టిలో ఉంచుకొని 10 కిలోల చొప్పున ఇవ్వాలి.

# శ్రీచైతన్య కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**ఇంటర్మీడియట్ అధికారులను సస్పెండ్ చేయాలి**

**శ్రీ చైతన్య విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి**

**యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలి**



*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 9, ప్రభాతవార్త :*

ఖమ్మం నగరంలోని శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో విద్యార్థిని చైతన్య ఆత్మహత్యాయత్నానికి పాల్పడడాన్ని నిరసిస్తూ బాధిత విద్యార్థినికి న్యాయం చేయాలని ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యు ఆధ్వర్యంలో సోమవారం శ్రీ చైతన్య విద్యాసంస్థల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యు ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉపేందర్, మస్తాన్‌లు మాట్లాడుతూ.... నిబంధనలకు విరుద్ధంగా ఆదివారం రోజు క్లాసులు జరుగుతున్న ఇంటర్మీడియట్ అదికారులు పట్టించుకోకుండా ఉండడం వలనే చైతన్య అనే విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల మీద ఇంటర్మీడియట్ అధికారులకు అంత వల్లమాలిన ప్రేమ ఎందుకని ప్రశ్నించారు. తనిఖీలు నిర్వహించడంలో నిబందనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవడంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారులు విఫలం చెందారని, తత్పలితంగా కార్పొరేట్ విద్యాసంస్థలు పడుతున్న ఒత్తిడిని తట్టుకోలేక నిన్న విద్యార్థిని బిల్డింగ్ నుంచి దూకి ప్రాణాపాయ స్థితిలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వరుస ఘటనలు జరుగుతున్న విద్యాశాఖాధికారులు ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఆంధ్ర కార్పొరేట్ శ్రీ చైతన్య విద్యా సంస్థల్లాగే, తెలంగాణలో కూడా అదే శ్రీ చైతన్య పేరుతో కొనసాగుతూ విచ్చలవిడిగా ఫీజులను దండుకుంటూ, విద్యార్థులపై మానసికమైన హింసను పెడుతూ, వారి మరణాలకు కారణమౌతున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాదీనం చేసుకోవాలని, శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థుల హక్కులను హరిస్తూ మనోవేదన గురిచేస్తూ వారిపై ఒత్తిడి తీసుకువచ్చి విద్యాబోధన చేస్తున్నారు. ఈ ఘటనపై కాలేజి యాజమాన్యం పూర్తి బాద్యత వహించాలి. తను కోలుకునే వరకు పూర్తిగా వైద్య ఖర్చులను కాలేజి యాజమాన్యమే భరించాలని ఈ ఘటనపై పోలీసులు పూర్తిస్థాయి విచారణను వెంటనే చేపట్టి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యార్థినికి న్యాయం జరిగేంత వరకు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్‌యు పోరాటం చేస్తుందన్నారు. అధికారులు స్పందించి శ్రీ చైతన్య విద్యాసంస్థల మీద చర్య తీసుకోవాలని, లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను ముందు పీడీఎస్‌యు సంఘం దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను ఆరెస్టు చేయడం తగదని అక్రమ అరెస్టులను అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్కే రాకేష్, గోపి, రామకృష్ణ, విజయ్, గణేష్, వెంకటేష్, శ్రావ్య, ప్రేమజ్యోతి, నాగేశ్వరి, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.




## ఈ నెల 11న సుబ్బారావు సంతాప సభను జయప్రదం చేయండి

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 9, ప్రభాతవార్త :*



ఖమ్మం నగరంలోని హామాలీ మిల్లు వర్కర్స్ పెడరేషన్ ఐఎఫ్‌టీయు అనుబంధం సంఘం ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల హమాలీ మిల్లు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు బోమకంటి రమేష్ మాట్లాడుతూ... సుబ్బారావు చనిపోవడం చాలా బాధాకరం. సుబ్బారావు కాఇర్మకులు సమస్యలపై పాటలు పాడుతూ ఉండేవారు. మే డే రోజు సుబ్బారావు కాళ్ళకు గజ్జెకటిటన గొంగడీవేసి పాటలు పాడుతూ కార్మికులను ఉత్తేజపరుస్తూ కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిత్యం పాటలు పాడుతూ ఉండే సుబ్బారావు చనిపోవడం కార్మికులకు కార్మిక ఉద్యమాలకు తీవ్రమైన నష్టమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, మొగిలయ్యా, వెంకటరెడ్డి, లక్ష్మీయ్య, సాగర్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

*సారపాక ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల అధ్యక్షులు బీరకా సాయిశ్రీను ఆధ్వర్యంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి జన్మదిన వేడుకలు సారపాక బీజెపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాంనాయక్, బీజేపీ సీనియర్ నాయకులు గుగోలోత్ బాలునాయక్, కిసాన్ కార్యవర్గ సభ్యులు బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు పాలం రవీందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు వెలిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

నందమూరి తారక రామారావు పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని నియోజకవర్గం టిడిపి కాలంలోనే అధికారంలోకి తీసుకొచ్చి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గొమ్మూరు కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహానికి స్థానిక టిడిపి నాయకుడు నిమ్మల నరసింహరావుతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. తెలంగాణలో టిడిపికి పునఃవైభవం వస్తుందని, రాబోయే ఎన్నికల్లో టిడిపిని ప్రజలు ఆదరిస్తారని అన్నారు. సింగమనేని శ్రీనివాసరావు, తోటకూర శ్రీనివాసరావు, శేషంజన్‌రావు, నిమ్మల వెంకటేశ్వర్లు, వెంకన్న, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.



## గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజ్యాధికారం సాదిద్దాం

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9:*



గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజ్యాధికారం సాదిద్దామని డిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. దళిత్ శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో చేపట్టిన పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్రలో భాగంగా సోమవారం మణుగూరు చేరుకున్న డాక్టర్ విశారదన్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. నూటికి 10 శాతం జనాభలేని అగ్రకులాలు ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలుతున్నప్పుడు 90 శాతంగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఈ దేశాన్ని ఏలకూడదా అని ప్రశ్నించారు. గోదావరి పరివాహక ప్రాంతంలో విస్తరించి ఉన్న సింగరేణి బొగ్గు గనుల్లో బొగ్గు తవ్వేది, వెలికి తీసేది, వెలుగులు అందించేది అనగారిన అట్టడుగు వర్గాలేనని గుర్తించుకోవాలన్నారు. మణుగూరు, కొత్తగూడెం, ఇల్లందుతోపాటు గోదావరిఖని ప్రాంతంలో బొగ్గు తవ్వి సంపద సృష్టిస్తున్న అట్టడుగు కులాలు అధికారంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో రెడ్డి, వెలమా, కమ్మ దొరల పాలనకు స్వస్తి పలికి అనగారిన వర్గాలు అధికారంలోకి రావడం కోసమే స్వరాజ్య పాదయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మన్, జిల్లా కన్వీనర్ మదు, జిల్లా ఇంచార్జిలు తలారి రాంబాబు, శక్రు నాయక్, సతీష్, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

*కాటారం, జనవరి 9, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నేడు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తహశీల్దార్ లక్కాకుల జివాకర్ రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున అర్హులైన లబ్ధిదారులు నేరుగా వచ్చి చెక్కులను అందుకోవాలని వారు కోరారు.

## అంగరగ వైభవంగా కొండా శ్రీధర్ జన్మధిన వేడుకలు

*ఖమ్మం కార్పొరేషన్, జనవరి 9, ప్రభాతవార్త :*



విద్యా ప్రధాత సేవా తత్పరుడు ఆర్యవైశ్య ప్రముఖులు మనందరివాడు ఆపద్బాంధవుడు వితరణ ఖమ్మం జిల్లాలోని అగ్రగామినిగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన రెజ్యూమెన్స్ విద్యాసంస్థల అధినేత కొండా శ్రీధర్ జన్మదిన వేడుకలను సాయి చేయుట ట్రస్ట్ అధినేత, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ కన్వీనర్ కొదుమూరి జగన్నాథం ఆధ్వర్యంలో శ్రీధర్ పాఠశాలలో శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి కేక్ కటింగ్ అనంతరం వారిక జన్మధిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు సిద్దంశెట్టి శ్రీకాంత్, కోదుమూరు భద్రయ్య, తాటికొండ అరవింద్, బూర్లె ప్రసాదరావు, కారంశెట్టి నరేందర్, రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి కాజా అజయ్, చేడే జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఆత్మహత్యాయత్నంపై విచారణ జరిపించాలి

*ఖమ్మం విద్యావిబాగం, జనవరి 8, ప్రభాతవార్త :*

ఖమ్మం శ్రీ చైతన్య కాలేజిలో చైతన్య అనే విద్యార్థి ఆత్మహత్యయత్నంపై విచారన జరిపించి కారకులపై కఠిన చర్యలు తీసుకొని ఆ విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని పీవైఎల్ జిల్లా అద్యక్షకార్యదర్శులు గంటా శ్రీను, ఎన్‌వీ రాకేష్‌లు ఆదివారం డిమాడ్ చేశారు. స్దానిక జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య సాధా క్యాంపస్‌లో చైతన్య అనే విద్యార్థి 3వ అంతస్తుపై నుండి దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకుంది. దీనిపై విచారణ జరిపి కారకులైన వారిని కఠినంగా శిక్షించి విద్యార్థి చైతన్యకు మెరుగైన వైద్యం అందించాలని ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌వి రాకేష్, జిల్లా అధ్యక్షులుడు గంటా శ్రీనులు డిమాండ్ చేశారు.




## వార్త ఎఫెక్ట్..'మద్యం మత్తులో ఉపాధ్యాయుడు'

### వార్త కథనానికి స్పందించిన ఐటిడిఐ అధికారులు

*మణుగూరు రూరల్,జనవరి 08 ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రభాతవార్త దిన పత్రికలో మద్యం మత్తులో ఉపాధ్యాయుడు హల్‌చల్ అనే వార్త కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు తెలిసిందే.. వెంటనే స్పందించిన భద్రాచలం ఐటిడిఏ అధికారులు ఎస్‌సిఆర్‌పి వెంకన్న సోమవారం మండల పరిధిలోని చినరాయిగూడెం గిరిజన ప్రాథమిక పాఠశాల చేరుకొని విచారణ చేపట్టారు. విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాలలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు పూనేం నాగేశ్వర్‌రావు పాఠశాలలో ఏలా ఉంటున్నారు. మద ్యం సేవించి పాఠశాలకు హాజరవుతున్నారా అని గ్రామస్తులను,విద్యార్థుల తల్లిదండ్రులను పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో భద్రాచలం ఐటిడిఐ,ఎస్‌సిఆర్‌పి వెంకన్న మాట్లాడుతూ..విద్యార్థుల తల్లిదండ్రులతో, విద్యార్థులతో, గ్రామస్తుల సమక్షంలో గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నాగేశ్వర్‌రావుపై సమగ్ర విచారణ చేపట్టడం జరిగిందని ఈ నివేదికను (డిడి) డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారికి అందించడం జరుగుతుందన్నారు. ఈ నివేదిక ప్రకారం డిడి వారిపై చర్యలు తీసుకుంటారన్నారు.

చిత్రం..విచిత్రం... విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సారు మాకొద్దు బాబోయ్..అంటూ ఉంటే..చినరాయిగూడెంలోని కొంతమంది గ్రామస్తులు మాత్రం సారు మద్యం అప్పుడప్పుడు తాగిన విద్యార్థులకు మంచిగా పాఠాలు చెప్తారుగా..మాస్టారు మీద ఎందుకు ఫిర్యాదు చేసారంటూ చిన్నారుల తల్లిదండ్రులపై పంచాయితీకి దిగటం విచిత్రంగా కనిపించింది.

## పండుగపూట పుస్తులేనా

### వంద పడకల ఆసుపత్రి కార్మికులకు

### 10నెలలు గడిచిన జీతాలేవ్

*మణుగూరు రూరల్,జనవరి 08 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహించే సుమారు 40మంది కాంట్రాక్ట్ కార్మికులకు 10 నెలలు గడుస్తున్న ఇంత వరకు వేతనాలు జమ కాకపోవడంతో..కుటుంబపోషణ భారమై తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోకవడం లేదని,వేతనాలు రాకపోవడంతో వడ్డీలకు,అప్పులు తీసుకు వచ్చి విధులకు హాజరవుతున్నామన్నారు. తమ గోడు ఎవరు వినిపించుకోవడం లేదని..పండగ పూటా కూడా పిల్లలతో పస్తులు ఉండాల్సి దేనా..అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని పండుగ నేపథ్యంలో జీతాలు చెల్లించాలని లేని పక్షంలో సంక్రాంతి పండుగ రోజే హాస్పటల్ ముందు ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో ధర్నా చేస్తామన్నారు. అదేవిధంగా కరోనా సమయంలో పెండింగ్‌లో ఉన్న వేతనాలను సైతం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెలగపల్లి జాన్,పి,భద్రం,పి.నారాయణ,ఆసుపత్రి కాంట్రాక్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆదివాసీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9:*

సింగరేణి సంస్థలో పని చేస్తున్న ఆదివాసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సోమవారం తమ సంఘం క్యాలెండర్ తెలంగాణ ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి ప్రతిభను చాటిన పలువురు క్రీడాకారులను ఆయన అభినందించారు. 67 కేజీల వేయిట్ లిఫ్టింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన కోరం అనిల్‌కుమార్, 71 కేజీల విభాగంలో పవర్ లిఫ్టింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన ఈసం



లక్ష్మయ్యలను ప్రభుత్వ విప్ రేగా కాంతారావు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం (సివిల్) దనసరి వెంకటేశ్వర్లు, పలువురు ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# బుడుగులలో హెల్త్ క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9:*

మణుగూరు మండల పరిధిలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామం బుడుగులలో సోమవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హెల్త్ క్యాంపులో స్థానికంగా నివసిస్తున్న వారి వద్ద నుంచి రక్త నమూనాలు సేకరించారు. ప్రతి ఇంటిని ప్రత్యేకంగా సందర్శించిన హెల్త్ టీం బాలింతల వివరాలు తెలుసుకుని ఆరోగ్యపరంగా వారు తీసుకోవాల్సి న జాగ్రత్తలు సూచించారు. ఖమ్మంతోగు, బుగ్గ గ్రామాల్లో ఇదే తరహా హెల్త్ క్యాంపు నిర్వహించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు



పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని అన్నారు. దోమ తెరలు విధిగా వాడాలని అవగాహన కల్పించారు. బీపీ, డయాబిటిస్ వ్యాధులతోపాటు క్యాన్సర్ స్క్రీనింగ్ చేసిన వారికి నెల వారి ఉచిత మందులకు గాను కార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిశాంత్, సూపర్‌వైజర్లు పుష్పారాణి, రాంప్రసాద్, సుజాత, శ్రావణి, రాధ, రమణలతోపాటు దుర్గాభవాని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9:*

మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం విజయకుమారి చేతుల మీదుగా ఎస్‌యూటీఎఫ్ మణుగూరు మండలం అధ్యక్షులు తమ సంఘం క్యాలెండర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండలం అధ్యక్షులు షేక్ మీరాహుస్సేన్ మాట్లాడుతూ ఈ నెల 13, 14 తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు ఇచ్చారు. ఫెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని




డిమాండ్ చేశారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ఇచ్చిన మాటకు కట్టుబడి పదోన్నతులు, బదిలీలు నిర్వహించడంతోపాటు ఖాళీలు వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కారం సీతారామయ్య, ముత్యాలమ్మనగర్ పంచాయతీ సర్పంచ్ జంపేశ్వరీ, తొగ్గూడెం సర్పంచ్ బొగ్గం రజిత, సంఘం నాయకులు తేజావత్ వెంకన్న, టి.విజయలక్ష్మి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

# ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఉచిత వైద్యం అందించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి 9:*

సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ఉచిత మెడికల్ సౌకర్యం కల్పించేలా వీటీసీ ఆదేశాలు జారీ చేయాలని ఐఎఫ్‌టీయూ డిమాండ్ చేసింది. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్‌తోపాటు డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్ పాష మాట్లాడుతూ గతంలో చేసిన పలు విజ్ఞప్తు ఆధారంగా సింగరేణి స్కిల్డ్ కాంట్రాక్టు కార్మికులకు వీటీసీ ఉచిత మెడికల్ వసతి ఆదేశాలు జారీ చేసిందన్నారు. అదే విధంగా సింగరేణి సెక్యూరిటీగా అనుబంధంగా పని



చేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు కూడా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ వసతి అందజేయాలన్నారు. సొంత డబ్బులతో మెడికల్ ఒకేషనల్ ట్రైనింగ్ చేయించుకోవడం మూలంగా పలువురు ప్రైవేటు సెక్యూరిటీ గార్డులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీని మూలంగా విధులకు అనుమతి లభించడం లేదన్నారు. కాంట్రాక్టర్ స్పందించి తమ సమస్య పరిష్కరించాలని కోరారు. వైద్య పరీక్షలకు గాను రూ.2500లు సొంతంగా వెచ్చించాల్సి న అవసరం కార్మికులపై తీవ్ర భారం పడుతుందన్నారు. ఈ సమస్యపై డైరెక్టర్(ఫా) ఎన్.చంద్రశేఖర్‌తోపాటు ఛీప్ సెక్యూరిటీ అధికారులను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ఏరియా అధ్యక్షులు అంగోతు మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో న్యాయవాదులపై, కోర్టు ఉద్యోగులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఇల్లెందు కోర్టు న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించారు. ఇల్లెందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తాడూరి మహేశ్వరరావు ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కోర్టు సిబ్బందిపై అక్రమంగా కేసులు బనాయించిన విషయం, హనుమకొండ జిల్లా సుబేదారి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వరంగల్ న్యాయవాది కొత్తపెల్లి రాజుపై అసభ్య పదజాలంతో దూషించి దాడి చేసిన సీఐ ఇమ్రాన్, కానిస్టేబుల్ కుమార్ ఘటనపై బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. అదేవిధంగా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ వెంటనే అమల్లోకి తీసుకురావాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సందర్భంగా కోరారు. ముందు, ముందు న్యాయవాదులపై దాడులు జరిగితే సహించేది లేదని స్పష్టం చేశ్రారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కలువల సుధాకర్, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తీక్, సీనియర్ న్యాయవాదులు సుడిగాలి వెంకటనర్సయ్య, పప్పుల గోపీనాథ్, పి.బాలకృష్ణ, కొండ నారాయణ, రబ్బాని, జూనియర్ న్యాయవాదులు కె.ఉమేశ్వరరావు, పి.జయప్రకాష్, సువర్ణపాక సత్యనారాయణ, సీహెచ్ నవీన్‌కుమార్, పిల్లి అజయ్, ఎం.సౌమ్య, అజ్మీర రమేష్, ఎస్.బన్సీలీల్, ఎం.వీరేంద్రులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్ట్‌లను ఖండించాలి : ఎంపిపి సత్యం



**గుండాల, జనవరి 9 ప్రభాతవార్త :**
పజా సమస్యలపై ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తున్న భద్రాచలం డివిజన్ కార్యదర్శి మోర రవిని పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ జిల్లా నాయకులు ఎంపిపి ముక్తి సత్యం అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం వరద బాధితులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇళ్ళు కట్టిస్తానని శాశ్వతంగా ముంపు నుండి విముక్తి కల్గిస్తానని చెప్పి నేటికీ ఆచరణకు నోచుకోక పోవడంతో గత 148 రోజులుగా ప్రజల పక్షాణనిలిచి మోర రవిని కొత్తగూడెం ఐఎఫ్‌టియు ఆఫీసులో అశ్వాపురం పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడం సరైంది కాదని అన్నారు. బాధితుల పక్షాన పోరాటాలు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన మాట నోచుకోక పోవడంతో ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్ట్‌లు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకొని ప్రజా పోరాటాలు చేస్తున్న మోర రవిని తక్షణమే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో గుండాల సర్పంచ్ కోరం సీతారాములు, ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, ఈసం కృష్ణ, అరెం నగేశ్, అజ్‌గర్, గడ్డం లాలయ్య, పర్షక రవి తదితరులు పాల్గొన్నారు.

## సంధాని స్మారక క్రీడలు ప్రారంభం



**గుండాల, జనవరి 9 ప్రభాతవార్త :**
దివంగత గుండాల ఎంపిటిసి ఎస్కే సంధాని స్మారక క్రికెట్ పోటీలను సోమవారం ములుగు ఎంఎల్‌ఏ సీతక్క కుమారుడు సూర్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతోపాటు, క్రీడల్లో రాణించాలని అన్నారు. ఈ ప్రాతంలో అభివృద్ధికి దోహదపడిన సంధాని ప్రస్తుతం మన మధ్యలో లేకపోవడం బాధాకరమన్నారు. యువత మత్తుకు బానిసలు కావద్దని మంచి మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కిన్నెర రాజశేఖర్, రేంజర్, మురళి, సర్పంచ్ కోరం సీతారాములు, ఎంపిటిసి కృష్ణారావు, మామకన్ను సర్పంచ్ ముత్యమాచారి, కోడెం వెంకటేశ్వర్లు, దుర్గ, పవన్, రవిందర్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జనవరి 09, ప్రభాతవార్త:**
ఎస్సై, కానిస్టేబుళ్ల అభ్యర్థులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదని డివైఎఫ్ఐ నాయకులు మహ్మద్ రజాక్ అన్నారు. సోమవారం హైద్రాబాద్‌లోని ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా నాయకులను అరెస్టు చేసి పట్టణ పోలీస్ స్టేషన్‌కు పోలీసులు తరలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నాయకులతో మరికొంతమందిని అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించడం సిగ్గు చేటని వెంటనే విడుదల చేయాలని డిమాండు చేశారు.

## అభివృద్ధికి అడ్డుపడకండి

### -పౌరసమితి ఆధ్వర్యంలో ర్యాలీ
### -మద్దతు తెలిపిన అఖిలపక్ష పార్టీలు
### -తహసీల్దారుకు వినతిపత్రం అందజేత

**చర్ల ప్రభాతవార్త:**
ఏజెన్సీ ప్రాంత అభివృద్ధిలో భాగంగా ఇక్కడి ప్రజానికానికి నిత్యం అవసరమైన ఇసుక గ్రావెల్ మట్టి వంటి వాటిని అడ్డుపడవద్దని ఇలాంటి వాటివల్ల స్థానిక ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతాంగానికి కూడా ఇబ్బందులు తప్పటం లేదని పౌర సమితి సభ్యులు చింతా నాగబాబు, నీలి ప్రసాద్, ఇరసవడ్ల రాము అన్నారు. సోమవారం చర్లలో పౌరసమితి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి అఖిలపక్ష నాయకులు నల్లపు దుర్గాప్రసాద్, చీమలమర్రి మురళీ, నక్కిబోయిన శ్రీనివాసయాదవ్, కొత్తపల్లి రామాంజనేయులు, బండారు రామకృష్ణలు ఆధ్వర్యంలో భారీ ఎత్తున వివిధ పార్టీలకు చెందిన నాయకులు రైతులు పాల్గొన్నారు. ఏజెన్సీ ప్రాంత గిరిజన గిరిజనేతర విద్యార్థుల మెరుగైన చదువుల కోసం కేంద్ర ప్రభుత్వంచే నిర్మితమవుతున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన ఇసుక అనుమతి కోరుతూ సదరు కాంట్రాక్టర్ తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. అట్టి వినతిని పరిశీలించిన ఆయన స్కూల్ నిర్మాణానికి, రైతుల మిర్చీ కల్లాలకు ఇసుక అనుమతులు ఇచ్చారు. దీంతో ఓ రాజకీయ పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు అట్టి అనుమతులను అడ్డుకున్నారు. ఈ సందర్భంలో తహసీల్దారుకు సదరు వ్యక్తి ఫోన్ చేసి దుర్భాషలాడినట్లు తెలిసింది. ఈ విషయమై తహసీల్దారు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. కాగా ఏ ప్రాంతంలో లేని అడ్డంకులు ఇక్కడ ఉండడతో పక్షాల ప్రజలు, రాజకీయ నాయకులు రోడ్డెక్కారు. ఇసుక గ్రావెల్ మట్టి వంటి వాటికి అనుమతులు ఇవ్వాలని ఏజెన్సీ ప్రాంతంలో నివసించే ప్రజానికానికి అధికారులు సహకారం అందించాలని కోరుతూ తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఉన్నతాధికారులు సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని పౌర సమితి అఖిలపక్ష నాయకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోదండరామయ్య, జడ్పిటీసీ ఇర్పా శాంత, సర్పంచ్‌లు కాపుల కృష్ణ, కోరం నాగేంద్ర, ఎంపీటీసీ మడకం పద్మ, నల్లూరి మురళీ, కాకి అనీల్, గూడపాటి సతీష్, అలబాల భాస్కర్, పంజారాజు, అలవాల మురళీ, సతీష్, బ్రహ్మానందరెడ్డి, గుంజి మాలద్రీ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబంలో పెద్ద దిక్కు కోల్పోవడం తీరని లోటు

**మహబూబాబాద్ రూరల్, జనవరి 09, ప్రభాతవార్త:**
ప్రతి కుటుంబాలలో పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తులను కోల్పోతో తీరని లోటు ఏర్పడుతుందని కేంద్ర మాజీ మంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. మండలంలోని రెడ్యాల గ్రామంలో పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి తల్లి సరోజన దేవి గత ఏడాది క్రితం మృతి చెందగా సోమవారం సంవత్సరికం ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వ వేము నరేందర్ రెడ్డి, నునావత్ రాధ, ౧ బి. రాజవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.




## ఇంప్లిమెంటర్ పై అవగాహన



**టేకులపల్లి, ప్రభాతవార్త:**
కోయగూడెం ఉపరితల గనిలో సేఫ్టి మేనేజ్‌మెంట్ ప్లాన్‌లో భాగంగా ఇంప్లిమెంటర్,మానిటర్‌ల పై సోమవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిఎం,ఎస్ఏటి కార్పోరేట్ గోపాలరాజు సింగరేణి గనిలోని అధికారులకు,ఉద్యోగులకు,ఆఫ్‌లోడింగ్, ఇన్‌చార్జీలకు సేఫ్టి మేనేజ్‌మెంట్ ప్లాన్ అమలులో అధికారులకు, సూపర్‌వైజర్లకు తీసుకోవాల్సిన బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం ప్రాజెక్టు అధికారి ఎన్ వీఆర్ ప్రహ్లాద్, ఇల్లందు ఏరియా రక్షణాధికారి పి. శ్రీనివాసు, కె వోసి ఇంజనీర్ సిహెచ్ శివశంకర్, మేనేజర్ సౌరబ్ సుమన్, రక్షణాధికారి కె.ఎస్.ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి తగాదాలో పాఠశాల రహదారి బంద్





**టేకులపల్లి, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన టేకులపల్లిలోని అన్నదమ్ముల ఆస్థి తగాదాలో గ్రావీటి ప్రైవేటు పాఠశాల రహదారి బంద్ చేసిన సంఘటన సోమవారం జరిగింది. టేకులపల్లి ఎస్సై భూక్య శ్రీనివాస్ కథనం ప్రకారం టేకులపల్లి గ్రామానికి చెందిన బోడ పూన్యనాయక్ గ్రావీటి పాఠశాల ఏర్పాటు చేశారు. ఈ పాఠశాల యజమానిగా గత కొన్ని సంవత్సరాల నుండి బాధ్యతలు చేపట్టి పాఠశాలను కొనసాగిస్తుండగా తమ సోదరుడైన బోడ వాల్యా భూమి వాటాలు సరిగా లేవని రహదారిలో పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా కంచెను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఇల్లందు కొత్తగూడెం ప్రధాన రహదారిపై సుమారు గంట సేపు రాస్తారోకో చేయగా రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీ సంఖ్యలో నిలిచి పోయాయి. ఆస్థిదగాదాకు సంబంధించిన ఇరువురిని అదుపులోకి తీసుకొని పాఠశాల యదావిధిగా కొనసాగేవిధంగా కంచెను తోలగించి రాస్తారోకోను విరమింప చేశారు. ఆస్థితగాదాలో ఉన్న పాఠశాలకు పిల్లలను ఏ విధంగా పంపించాలో అని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## జేకే ఓసీ కొత్త ప్రాజెక్టు అనుమతులపై కలెక్టర్‌ను కలిసిన అధికారులు

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే ఉపరితలగని కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన ప్రభుత్వ, ఫారెస్ట్ భూములకు సంబంధించిన అనుమతుల కొరకు డైరెక్టర్ ఆపరేషన్స్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సింగరేణి అధికారులు సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిశారు. డైరెక్టర్ ఫాతో పాటు ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు, జీఎం ఎస్టేట్స్ రవి ప్రసాద్‌లు కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిసి కొత్త ప్రాజెక్టుకు సంబంధించిన అనుమతుల గురించి సమీక్షించి, చర్చించారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారని సింగరేణి అధికారులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎఫ్‌డీవో నీరజ్ టెబ్రివాల్, కొత్తగూడెం ఆర్డీవో స్వర్ణలత, ఇల్లెందు తహసిల్దార్ కృష్ణవేణి, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా వాసవి క్యాబినేట్‌లో దమ్మపేట వాసుల ప్రమాణ స్వీకారం





*దమ్మపేట, జనవరి 9 ప్రభాతవార్త:*

వాసవిక్లబ్ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరుగగా దమ్మపేట వాసులు పలువురు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ అంతర్జాతీయ అధ్యక్షులు యాదా నాగేశ్వరావు హాజరై మాట్లాడుతూ జిల్లాలోని 43క్లబ్బుల పరిధిలో జనవరి1వ తేదీన తల్లిదండ్రులకు పాద పూజ కార్యక్రమంతో ప్రారంభించి ఈరోజు 102 మంది జిల్లా ఆఫీసర్స్, 42 క్లబ్బుల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అద్భుతంగా డిస్కాన్ స్థాయిలో నిర్వహించిన జిల్లా గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరావును అభినందించారు. ఈ సమావేశంలో క్లబ్‌ల యాక్టివిటీ ఫండ్‌కు సంబంధించిన రూ.6లక్షల చెక్కును అందజేశారు. ఈక్రమంలో క్రౌన్ స్టార్ దోసపాటి వెంకటేశ్వరావు, సిల్వర్ స్టార్ క్యాబినేట్ సెక్రటరీ దారా మల్లిఖార్జునరావు, జోన్ చైర్మన్ మాసెట్టి వరప్రసాద్‌ను, వివిధ క్లబ్బుల అధ్యక్షులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దారా నర్సింహారావు, గుమ్మడవల్లి శ్రీనివాస్, కడవెండి శ్రీనివాస్, రేగూరి హనుమంతరావు, పోలిశెట్టి శివకుమార్, గోళ్ళ రాధాకృష్ణ, వరప్రసాద్, విశ్వనాద్ గుప్త, కొత్తూరు కిషోర్ తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## 18న చిలకలగండి ఆలయంలో వేలం పాట

*అశ్వారావుపేట రూరల్, జనవరి 9 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ఈనెల 18న వేలం పాట నిర్వహించడం జరుగుతుందని దేవస్థాన కమిటీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఆలయంలో జాతర సందర్భంగా కొబ్బరి కాయలు, పూజా సామగ్రి అమ్ముకొనుటకు, కొబ్బరిచిప్పలు ప్రోగు చేసుకొనుటకు, ఐస్ క్రీమ్ కూల్ డ్రింక్ అమ్ముకొనుటకు, లడ్డూ పులిహోర ప్రసాదం అమ్ముకొనుటకు, జాతరలో దుకాణ దారులకు కరెంట్ సరఫరా చేయుట నడుపు కొనుటకు వేలం పాట జరుగుతుందని అన్నారు. ది.18.03.2023 నుండి 24.03.2023 వరకూ అనగా ఏడు రోజుల కాల పరిమితికి గాను ఈ వేలం పాట జరుగుతుందని తెలిపారు. 18వ తేదీ బుధవారం మద్యాహ్నం ఆలయ ప్రాంగణంలో జరిగే వేలంపాటకు నిబంధనల మేరకు పాల్గొనాలని కోరారు.

## బిఆర్‌యస్ కార్యకర్తలను కలిసిన పొంగులేటి



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 09, ప్రభాతవార్త*

మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం మండలంలోని పలువురు బిఆర్‌యస్ కార్యకర్తలను కలుసుకున్నారు. వారితో కాసేపు ముచ్చటించి అందరికీ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అనంతరంపెంట్లం గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన బాలుడు మాందాసు శశిప్రణయ్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పొంగులేటి వెంట మువ్వా విజయ్ బాబు, జారే ఆదినారాయణ, పర్సా వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఐలయ్య మృతికి సంతాపం

*కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:*

టీబీజీకేఎస్ బ్రాంచి సెక్రటరీ గడప రాజయ్య, కొమరయ్యల తండ్రి గడప ఐలయ్య మృతికి టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సంతాపం తెలిపారు. రుద్రంపూర్ నాలా ఏరియాలో ఉంటున్న వారి నివాసానికి వెళ్లి ఐలయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీబీజీకేఎస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## సంతాప సభను విజయవంతం చేయండి

*నెల్లికుదురు, జనవరి 9, ప్రభాతవార్త*

కామ్రెడ్ వెంకన్న సంతాప సభను విజయవంతం చేయాలని సిపిఐఎంఎల్ న్యుడెమోక్రసీ నెల్లికుదురు ఎస్‌డిఎల్‌సి కార్యదర్శి అసోద యాకుబ్ తెలిపారు. సోమవారం ఈ మేరకు సంబందిత గోడపత్రికను మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ఈ నెల 11న గూడురు మండల కేంద్రంలో సిపిఐఎంఎల్ న్యుడెమోక్రసీ నార్తు, ఈస్టు జోన్ తెలంగాణ రిజినల్ కమిటీ సభ్యుడు కామ్రెడ్ వెంకన్న ( విక్రమ్) సంతాప బహిరంగ సభను విజయవంతం చేయడానికి పలువురు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## కంటి వెలుగు గోడపత్రికల ఆవిష్కరణ



*అన్నపురెడ్డిపల్లి, జనవరి 09, ప్రభాతవార్త*

తెలంగాణా ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి ప్రియాంక కోరారు. సోమవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలోప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన ఆమె మాట్లాడుతూ ఈ నెల 18 నుండి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమం మే 25 వరకు కొనసాగుతుందని, మండలంలో ప్రత్యేక శిబిరాల ద్వారా కంటి సమస్యలు ఉన్నవారిని పరీక్షించి ఉచితంగా కళ్ళజోళ్ళు, మందులు అందజేయటం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలుసద్వినియోగం చేసుకుని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా కంటివెలుగు కరపత్రాలు, గోడ పత్రికలనుతహశీల్దార్ భద్రకాళి, యం.పి.పి సున్నం లలిత, జడ్పీటిసి లాలమ్మ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.,

## విశ్వవ్యాప్త సమాచారాన్ని అందించటంలో వార్త ముందంజ



*కామేపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:*

విశ్వవ్యాప్త సమాచారాన్ని ప్రజలకు ఎప్పటికప్పుడు అందించడంలో వార్త తెలుగు జాతీయ దినపత్రిక ముందంజలో ఉందని తహశీల్దార్ కోట రవికుమార్, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్, ఏవో బి.తారాదేవి, డిప్యూటీ తహశీల్దార్ రహీం, డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష, లైబ్రేరియన్ ఎస్.లలితకుమారి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్‌లు పేర్కొన్నారు. వార్త తెలుగు జాతీయ దినపత్రిక రూపొందించిన క్యాలెండర్‌ను సోమవారం లాంఛనంగా ఆవిష్కరించారు. సమాజంలో ప్రజలకు అవసరమైన విలువైన సమాచారాన్ని ఒకవైపు అందిస్తూనే మరోవైపు అవినీతి అక్రమాలను ఎండ కడుతున్నట్లు తెలిపారు.ప్రజల పక్షమే వార్త లక్ష్యమన్నారు.వార్త దినపత్రిక అన్ని వర్గాల ప్రజల ఆదరబిమానాలను చురగొందని అన్నారు.మండల స్థాయి అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, గ్రామస్తులు, రైతులు, వ్యవసాయ కూలీల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో వార్త జర్నలిస్టు చిలుముల రమేష్, ఉపసర్పంచ్ బత్తుల పుల్ల య్య, దేవేండ్ల రామకృష్ణ,పుచ్చకాయల వెంకటకృష్ణ, నవీన్,ప్రవీణ్,రమేష్ పాల్గొన్నారు.




## సిపిఐ నియోజకవర్గ కన్వీనర్‌గా సయ్యద్ సలీమ్

*అశ్వారావుపేట రూరల్, జనవరి 9 ప్రభాతవార్త:*



భారత కమ్యునిష్టు పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ కన్వీనర్‌గా సయ్యద్ సలీమ్ ఎన్నికయ్యారు. స్థానికంగా జరిగిన సిపిఐ పార్టీ నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశంలో 32 మందితో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి షాబీర్ పాషాల ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ ఎన్నికల నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. వారి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా జరిగిన ఎన్నికలో సయ్యద్ సలీమ్‌ను నియోజకవర్గ కన్వీనర్‌గా నియామకం అయ్యారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల మద్యలో ఉండి వారి యొక్క సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## విద్యార్థి సంఘ నాయకుల ముందస్తు అరెస్టులు

*దమ్మపేట, జనవరి 9 ప్రభాతవార్త:*



ఛలో ప్రగతి భవన్ ముట్టడికి బయలుదేరిన ఎఐఎస్‌ఎఫ్, ఎఐవైఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు పోలీస్‌లు ముందస్తు అరెస్టులు చేశారు. రాష్ట్రంలో ఎస్ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఛలో ప్రగతికి విద్యార్థి, వామపక్ష, యువజన సంఘాలు పిలుపునిచ్చాన నేపథ్యంలో కార్యక్రమానికి వెళ్తున్న ఎఐఎస్‌ఎఫ్ దమ్మపేట మండల కార్యదర్శి బత్తుల సాయి, ఎఐవైఎఫ్ మండల కార్యదర్శి సంకుపాక ధర్మలను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, అరెస్టులను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## తొమ్మిది మంది బడిబయట పిల్లల గుర్తింపు



*అశ్వారావుపేట టౌన్, జనవరి 9 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని 9మంది బడియబట పిల్లలను గుర్తించడం జరిగిందని సిఆర్‌పి సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు పేర్కొన్నారు. సోమవారం కాంప్లెక్స్ పరిధిలోని నందమూరినగర్, అల్లూరి సీతారామరాజు నగర్ ప్రాంతాల్లో ఇంటింటి సర్వే జరిపి డ్రాప్ అవుట్ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి వివరాలను సేకరించారు. ఏ తరగతిలో బడి మానేసారు, ఆధార్, ఫోన్ నెంబర్ వంటి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రెండు ప్రాంతంలో 9మంది విద్యార్థులను గుర్తించడం జరిగిందని తెలిపారు. వీరిలో 6 నుండి 14 సంవత్సరాల లోపు పిల్లలైతే తిరిగి పాఠశాలకు గాని, యుఆర్ఎస్, కెజిబివిల్లో గాని చేర్పించనున్నట్లు తెలిపారు. 15 నుండి 19 సంవత్సరాల లోపు వారిని ఓపెన్ స్కూల్‌లో చేర్పించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జ్యోతి, హెచ్ఎం నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.




# మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -రంగురాళ్లబోడులో పక్కా గృహాలు ఏర్పాటుచేయాలి-గిరిజనులకు అండగా కాంగ్రెస్

*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 9*

ఏజెన్సీ ప్రాంతమైన రంగురాళ్లబోడులో గిరిజన కుటుంబాలకు పక్కా గృహాలు ఏర్పాటుచేయాలని తెగుళ్ల బారితో నష్టపోయిన మిర్చి రైతులను ప్రబుత్వం ఆదుకోవాలని వైరా నియోజకవర్గ నాయకులు, కాంగ్రెస్ నేత దారావత్ రామ్మూర్తినాయక్ అన్నారు సింగరేణి మండలంలో సోమవారం పైల్‌తండా, గేటు రేలకాయలపలి , జైత్రాంతండా, పాటి మీద గుంపు, పాతరేలకాయలపల్లి, రంగురాళ్లబోడు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు పాటిమీద గుంపు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బాలకిష్ణస్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రంగురాళ్లబోడులో గిరిజన కుటుంబాల గృహాలను సందర్శించి మిర్చితోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగురాళ్లబోడులో గిరిజన కుటుంబాలు నివాసయోగ్యం లేక పడుతున్న ఇబ్బందులు అధికారులకు కనబడుటలేదా అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పోడు సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నా పోడు సాగుదారులకు హక్కు పత్రాలు



కల్పించాలన్నారు. గిరిజన కుటుంబాల ఇబ్బందులను ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి తక్షణమే వారికి న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా చీమలపాడు, రేలకాయలపల్లి, జైత్రాంతండా, పరిధిలో గల వ్యవసాయ పోడు భూములకు పట్టాలు మంజూరి చేయాలని డిమాండ్ చేసారు. ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు ఎన్నికల సమయంలో రైతులకు ఋణమాఫీ చేస్తామని ఇంతవరకు చేయకపోవడం విచారకరమన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలే గుణపాఠం చెప్తారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేసారు. మిర్చి సాగు చేసిన రైతులు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి నేడు నల్లి తెగుళ్లతో దిగుబడులు రాక బారిగా నష్టపోయారన్నారు. ప్రతి మిర్చి రైతుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా కాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు వగదాల మంజుల, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత భద్రునాయక్, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మండల ఎస్టి సెల్ అధ్యక్షులు వాంకుడోతు గోపాల్ నాయక్, వీసాల వెంకటేశ్వర్లు, రాజేష్, కిషన్, బాలకిష్ణ, తారాచంద్, బాలాజీ, సూర్యానాయక్, రాంబాబు, బండారు నాగేశ్వరరావు, రాములు, పాల్గొన్నారు.

### ఇన్‌కం టాక్స్ కమీషనర్‌ను కలిసిన బిఆర్ఎస్ నేతలు



*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 9*

తెలంగాణ ఇన్‌కంటాక్స్ కమీషనర్ లావుడ్యా జీవన్‌లాల్, ఆయన సతీమణి, ఐజి అధికారిణి శ్రీశ్రీప్రావాత్య వను సోమవారం మండల బిఆర్ఎస్ నేతలు కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, మండల నాయకులు అజ్మీర వీరన్న, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సర్పంచ్ బానోతు కుమార్, మార్కెట్‌కమిటి డైరక్టర్ వాంకుడోతు నరేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ ఆధ్వర్యంలో 2 లాప్టాప్‌లు వితరణ

*వైరా, జనవరి09,ప్రభాతవార్త:*

వైరా గ్రేట్ విజన్ అధ్యక్షులు లయన్ డాక్టర్ శ్రీధర్‌గౌడ్ ఆధ్వర్యంలో పర్మినెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా నీలాద్రిలో జరిగిన జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో త్రివేణి సంగమ జోన్ సోషల్‌లో వైరాకు చెందిన బిటెక్ ఫస్టియర్ విద్యార్థి పాపగంటి నిఖిల్‌కు, స్నానాల లక్ష్మీపురంకు చెందిన మల్లు ఉమ కీర్తికి బిటెక్ ఫస్టియర్ విద్యార్థికి లాప్టాప్‌లు అందించారు. త్రివేణి సంగమ జోన్ సోషల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్‌కు సర్వీస్ అవార్డుల పంట, లాప్టాప్‌లు, విజన్‌కు అవార్డులు పిఎస్టిలు




అందుకున్నారు. జోన్ చైర్మన్ దంపతులను ఘనంగా సన్మానించారు. లాప్టాప్‌లు అందిన దాతలు లగడపాటి ప్రభాకర్‌రావు, వుంద్రు శ్యామ్‌బాబు కట్టా శేఖర్‌బాబు, యనమదినద శ్రీనును డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ తీగల మోహన్‌రావు, విడిజి వన్ సిహెచ్.వి.శివప్రసాద్, పిడిజి డాక్టర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిఎంటి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి, క్లబ్ సెక్రటరీ తోటకూర శ్రీకాంత్, క్లబ్ ట్రెజరర్ గంగవరపు కిషన్, డాక్టర్ చంద్రకళ, లగడపాటి లక్ష్మీరాజ్యం, కొమ్మినేని శివప్రసాద్, భారతి, దివ్య, కాపా ఆదిలక్ష్మి, కట్టా శేఖర్‌బాబు, యనమద్ది శ్రీను, రామకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### కారేపల్లి గురుకుల పాఠశాలకు స్వచ్ఛ గురుకుల్ అవార్డు ప్రధానం



*కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 9*

కారేపల్లిలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ఇల్లందు పరిధిలోని గురుకుల పాఠశాలకు స్వచ్ఛ గురుకుల్ అవార్డు రాగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డి అనుదీప్ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. 5,9,2022 నుండి 11.9.2022 వరకు స్వచ్ఛ గురుకుల పాఠశాలలో పరిసరాలు, క్రమశిక్షణ, ఇతర అంశాలపై జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతికింద రూ. 20వేలను కళాశాల సిబ్బంది అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది లిల్లి పాల్గొన్నారు.

### వాణి వివేకానంద విద్యాలయంలో ఘనంగా బొమ్మల కొలువు

*వైరా, జనవరి09,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని వాణి వివేకానంద విద్యాలయంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా బొమ్మల కొలువు ఘనంగా జరిపారు. బొమ్మల కొలువులో భాగంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అంతా కలిసి రకరకాల బొమ్మలతో అందంగా బొమ్మలన్నింటిని ఒక దగ్గర ఉంచి సంక్రాంతి రోజున సమర్పించే పొంగలిని ఐటీవల పండించిన ధాన్యంతో తయారు చేసిన వంటకాన్ని లక్ష్మీదేవికి నైవేద్యంగా పెట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా విద్యార్థులను వరుస క్రమంలో కూర్చోబెట్టి బోగి పళ్ళతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ చుండూరి కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ చుండూరి వాణి మాట్లాడుతూ ఉత్తరాయణ పుణ్యకాలం సంక్రాంతితో ప్రారంభమవుతుందని, తర్వాత ఆరు నెలలు దేవతల పగటి సమయం,



అత్యంత పవిత్రమైందిగా పరిగణించబడుతుందని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కన్వీనర్ గింజుపల్లి జనార్ధన్, గాయని బేగం, డాన్స్ మాస్టర్ కిరణ్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### వైరాలో సంతూర్ సంక్రాంతి ముగ్గుల పోటీలు



*వైరా, జనవరి09,ప్రభాతవార్త:*

వైరాలో గాంధీచౌక్ ఆవరణ నందు సంతూర్ వారి సంక్రాంతి ముగ్గుల పోటీలు భారీ ఎత్తులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి బహుమతి మిక్సర్ గ్రైండర్, ద్వితీయ బహుమతి రైస్ కుక్కర్, తృతీయ బహుమతి టిఫిన్ కేటిల్‌తో పాటు పది కన్సొలేషన్ బహుమతులు, పాల్గొన్న ప్రతిఒక్కరికి సంతూర్ వారి బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా డిస్ట్రిబ్యూటర్ వనమా సూరి, వెంకటేష్, కంపెనీ ప్రతినిధి, మల్లేష్, కిరాణా సంఘం సభ్యులు చిన్ని, రవి, శ్రీనివాసరావు, కృష్ణారావు, మోహన్‌రావు, సైదేశ్వరరావు, సత్యనారాయణ, నవీన్, మధు, గాంధీచౌక్ యూత్ పాల్గొన్నారు.

## చిట్టెమ్మకు నివాళులు అర్పించిన మదన్‌లాల్

*వైరా, జనవరి09,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ 12వ వార్డులో రేచర్ల చిట్టెమనమ మరణించిన విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ వైరా వచ్చి రేచర్ల చిట్టెమ్మ భౌతికఖాయం వదనద పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం చిట్టెమ్మ కొడుకులను మదన్‌లాల్ పరామర్శించారు. నివాళి అర్పించిన వారిలో మాదినేని దుర్గాప్రసాద్, మేదరమెట్ల శ్రీనివాస్‌రావు, కొత్తా వెంకటేశ్వర్‌రావుఉ, దొంతెబోయిన గోపి, పుప్పాల అనంతరామయ్య, నల్గొండ నాని, రంగా సత్యనారాయణ, వల్లెపు రాము, బత్తుల వెంకటేష్, కొమ్ము సైదులు, వెంకన్న, నల్లమోతు లక్ష్మీనారాయణ, ముదిగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# గ్యాస్ వినియోగదారులు జాగ్రత్తలు పాటించండి

## మేనేజింగ్ పాట్నర్ వందనపు సత్యనారాయణ

**సత్తుపల్లి, జనవరి 09, ప్రభాతవార్త:** ప్రస్తుత జన జీవన విధానంలో మారు మూల గ్రామాలలో సైతం గ్యాస్ వినియోగం రోజు రోజుకు విస్తరిస్తున్న దృష్ట్యా వినియోగదారులు గ్యాస్ పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీ వెంకటేశ్వరా ఇండియన్ గ్యాస్ సర్వీస్ మేనేజింగ్ పాట్నర్ వందనపు సత్యనారాయణ సూచించారు. ఇండియన్ గ్యాస్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా సత్తుపల్లి ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో భద్రత సూచనల బ్రోచర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంట సమయంలో గృహిణులు కాటన్ దుస్తులు ధరించాలని, వంట పూర్తి కాగానే రెగ్యులేటర్ యొక్క నాబ్‌ను ఆఫ్ చేయాలని, సిలిండర్ కంటే స్టవ్ ఎత్తులో ఉండే విధంగా చూసుకోవాలని, వంట సమయంలో బయటకు వెళ్లరాదని,లీకేజీ గాని, వాసనలు గాని వస్తే ఏ సమయంలోనైనా ఎలక్ట్రికల్ వస్తువులు ఆపడం కానీ, ఆన్ చేయడం వంటివి చేయరాదని, వెంటనే కిటికీలు తెరిచి ఉంచాలని, గ్యాస్ లీకేజ్ అవుతున్నట్లయితే 1906 నెంబర్‌ను



సంప్రదించాలని ఈ సందర్భంగా సత్యనారాయణ గ్యాస్ వాడకం పై అవగాహన కల్పించారు. అదే విధంగా వంట గదిలో దీపాలు కానీ మండే వస్తువుల వంటివి ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా వినియోగదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ పాట్నర్ కోటగిరి సుధాకర్, సిబ్బంది చందర్రావు, నూర్జహన్, సతీష్, మణి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో ఎట్టకేలకు లారీలెక్కిన ధాన్యం

**సత్తుపల్లి, జనవరి 09, ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ నెల రోజుల నుంచి అట్టి కేంద్రాలలో ధాన్యం ఎగుమతి కాకుండా ఉండటంతో రైతులు లబో దిబో మంటూ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దృష్టికి తీసుకెళ్లడంతో ఎమ్మెల్యే రైతుల ఆవేధనను అర్థం చేసుకొని ఆయన ఖమ్మం జిల్లా జేసీ మరియు సివిల్ సప్లయ్ అధికారులతో మాట్లాడి ఎట్టకేలకు ధాన్యం ఎగుమతికి అనుమతి లభించే విధంగా కృషి చేశారు. ఖమ్మం జిల్లా రైస్



మిల్లర్స్ ఇక్కడి ధాన్యాన్ని ఎగుమతి చేయడం జరుగుతుంది. ఇటీవల మిల్లర్ల టార్గెట్ పూర్తి కావడంతో ఆయా మిల్లర్లు తాము దిగుమతి చేసుకోలేమని చెప్పడంతో ఇక్కడ ధాన్యం నిల్వ ఉండి పోయింది. ఈ మేరకు జిల్లా అధికారుల సూచనల మేరకు వేంసూరు మండలం, కందుకూరు గ్రామంలో నెల రోజుల నుంచి కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని ఎట్టకేలకు ఆధివారం నుంచి పొరుగు జిల్లా అయిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని రైస్ మిల్లర్‌లతో మాట్లాడి ధాన్యాన్ని ఎగుమతి చేయడం జరిగింది. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రైతుల బాధలను అర్థం చేసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడి ధాన్యాన్ని ఎగుమతి చేయించినందుకు కందుకూరు గ్రామ రైతులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## మంత్రి కేటీఆర్ మామ దశ దిన కర్మకు హాజరైన ఎమ్మెల్యే



**సత్తుపల్లి, జనవరి 09, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ, పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ మామ పాకాల హరినాథరావు ఇటీవల మృతి చెందగా, హైదరాబాదులోని జేఆర్‌సీ కన్వెన్షన్ నందు సోమవారం జరిగిన దశ దిన కర్మలకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరైనారు. స్వర్గీయ పాకాల హరినాథరావు చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. మంత్రి కేటీఆర్‌ను కలిసి హరి నాథ్‌రావు మృతి పట్ల సండ్ర ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


## చేపల బాంబుతోనే చేతికి గాయాలు

**బయ్యారం, జనవరి 9, ప్రభాతవార్త** చేపలవేటకోసం ఉపయోగించిన చిన్నపాటి బాంబులతోనే రైల్వే ఉద్యోగి బొందకొల్లు రవి చేతికి తీవ్ర గాయాలైనట్లు గార్ల, బయ్యారం సిఐ బాలాజీ తెలిపారు. సోమవారం ఈ మేరకు సిఐ బయ్యారం పెద్దచెరువు వద్ద జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ....కురవి మండలం గుండ్రాతి మడుగు స్టేషన్ పరిధిలోని రైల్వేగేట్ వద్ద పనిచేసె ఉద్యోగి రవి తోటి ఉద్యోగులు ఉమేష్, రాజు, కొమిరెల్లితో కలిసి ఆదివారం సెలవుదినం కావడంతో చెరువు వద్దకు వెళ్ళారన్నారు. అతరువాత కొమిరెల్లి ఇంటికి వెళ్ళిపోగా మిగితా ముగ్గురు సాయిత్రం చెరువు వద్దనే ఉన్నారు. రవి మలవిసర్జనకు అని వెళ్ళిన సమయంలో శబ్దం వచ్చింది, వెళ్ళి చూడగానే నీటిలో పడిపోయాడని అతని మిత్రులు తెలిపినట్లు తెలిపారు. నీటిలో పడిన రవిని బయటకు తీసి అస్పత్రికి తరలించారన్నారు. చేపలకోసం ఎవ్వరైన అప్రాంతంలో పెట్టిన బాంబును రవి చేతిలో పట్టుకుని వేసె ప్రయత్నంలో ప్రమాధం జరిగిందా ? వారే వేటకోసం బాంబుతో అక్కడికి వెళ్ళి నీటిలో వేసే క్రమంలో బాంబు పెలిందా ? అనే కోణంలో పూర్తి విచారణ చేసి, పూర్తి వివరాలు త్వరలో వెల్లడించనున్నట్లు సిఐ తెలిపారు.

## మండలంలో పొంగులేటి పరామర్శలు, అభినందనలు



**తల్లాడ, జనవరి 9, ప్రభాతవార్త** మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం వివిధ గ్రామాల్లో కుటుంబ సభ్యులను పరామర్శించిన అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించారు. తల్లాడలో దగ్గుల కృష్ణారెడ్డి, మల్లవరంలో బెల్లంకొండ కోటయ్య కుటుంబ సభ్యులను, అంజనాపురం గ్రామంలో గురిజాల రామారావు కుటుంబ సభ్యులను, తల్లాడలో కృష్ణారెడ్డి, శ్రీచరణ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గుంటుపల్లి వెంకటయ్యను పరామర్శించారు. అలాగే రేజర్లలో బండారుపల్లి రామారావు కుమారుడు, కోడల్ని, తెలగారంలో తూము వెంకటేశ్వరరావు కొడుకు, కోడలిని ఆశీర్వదించారు. మల్లారంలో కోటయ్య మరణానికి గల కారణాలను ఆయన



కుమారులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, గోపిశెట్టి వెంకటేశ్వర్లు, కొమ్మినేని ప్రభాకరరావు, వేమిశెట్టి నాగన్న, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, నరాల వెంకటేశ్వరరెడ్డి, గణేశుల రవి, తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, గురిజాల వెంకటయ్య, దగ్గుల వెంకటరెడ్డి, పొన్నం కృష్ణయ్య, తాళ్ళ జోసెఫ్, దగ్గుల భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర మంత్రి పర్యటనను విజయవంతం చేయండి



**తల్లాడ, జనవరి 9, ప్రభాతవార్త** ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ, సహకార శాఖ సహాయ మంత్రి బీఎల్. వర్మ పర్యటనను విజయవంతం చేయాలని సత్తుపల్లి నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు కోరారు. సోమవారం తల్లాడలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు కేంద్ర మంత్రి అన్నారుగూడెం గ్రామంలో రైతులతో ముఖాముఖి చర్చ జరుపుతారని అన్నారు. పర్యటన సందర్భంగా రైతాంగం తమ సమస్యలైన ప్రధానమంగా మండలంలోని ఎన్ఎస్‌పి సిరిపురం మేజర్ కాలువ నీటి సరఫరా నిలిపివేత, ప్రధానమంత్రి సన్మానిధి యోజన రాని రైతులు, ఇళ్ళు లేని నిరుపేదలు, ఇళ్ళ స్థలాలు లేనటువంటి పేదలు, ఇతర ఏ సమస్యలనా ఉన్నవారు మంత్రికి తమ సమస్యలపై వినతిపత్రం సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, సెక్రటరీ గాద కృష్ణారావు, ఓబిసి మండల అధ్యక్షులు వాడవల్లి నాగేశ్వరరావు, రాయల రమేష్, ఎల్లంకి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన తహశీల్దార్



**కల్లూరు, జనవరి 9, ప్రభాతవార్త** 2023 నూతన సంవత్సర వార్త క్యాలెండర్‌ను సోమవారం తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ ఆవిష్కరించారు. పత్రికలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళి, అవగాహన పెంచుతూ గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి దోహదపడుతున్నాయన్నారు. పత్రికలు గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్యపరిచే విధంగా కూడా శీర్షికలు రాయాలని అన్నారు. సమాజ సేవలో పత్రిక విలేకర్ల పాత్ర ఎంతో విలువైందన్నారు. సమాజాన్ని చైతన్య పరిచే ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న విలేకరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్త విలేకరి కాకిత రామారావుతో పాటు ఆర్ఐ 1 షేక్ అన్వర్, ఆర్ఐ 2 స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్‌లు ఋణాలు ఇప్పించాలి



**కల్లూరు, జనవరి 9, ప్రభాతవార్త** తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ఫ్ డిఆర్‌డిఏ, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ చెన్నూరు నందు కమ్యూనిటీ బెస్ట్ రికవరీ మెకానిజం సిబిఆర్‌ఎంకు సంబంధించి బ్యాంక్ నందు సమావేశం నిర్వహించారు. స్వయం సహాయక సంఘాలు, అర్హత గల ప్రతి సంఘమునకు బ్యాంకులు ఇప్పించాలని బ్యాంక్ మేనేజర్ మామిడి ప్రసన్నకుమార్, ఏపిఎం వెంకట రామారావు గ్రామదీపికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జి. కిరణ్ నాయక్, కె. సాంబశివరావు, ఫీల్డ్ ఆఫీసర్లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు టి. రాజ్యలక్ష్మి, పి. వెంకటేశ్వర్లు, టి. ఎస్తేరు, ఆనందకుమారి, జి. రాధారుక్మిణి, గ్రామ దీపికలు వేము నాగమణి, అరుణ, రజిత, కళావతి, మణి, రాణి పాల్గొన్నారు.

# అండర్ హైవే బ్రిడ్జి నిర్మాణ పనులను అడ్డుకున్న గువ్వలగూడెం ప్రజలు





**నేలకొండపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:**
ల్లగువ్వలగూడెం గ్రామం సమీపంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న అండర్ హైవే బ్రిడ్జి నిర్మాణ పనులను సోమవారం ఆగ్రామ ఎస్సీ కాలనీకి చెందిన దళిత మహిళలు, పురుషులు, ప్రజలు పెద్దఎత్తున తరలి వెళ్ళి అడ్డుకున్నారు. ఆగ్రామ ఎస్సీ కాలనీవాసులకు చెందిన ముత్యాలమ్మ ఆలయం ఉండటంతో వారు పనులు జరగకుండా అడ్డుకున్నారు. అక్కడి ముత్యాలమ్మతల్లి ఆలయంను వేరొకచోట పునర్ నిర్మాణం చేసిన తదుపరి అండర్ హైవే బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టాలని డిమాండ్ చేసారు. మహిళలు కొందరు ముత్యాలమ్మతల్లి ఆవహించి పూనకాలు వచ్చి ఉగ్రంతో ఊగిపోయారు. దీంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి. ఆతర్వాత ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు వంగూరి ఆనందరావు నాయకత్వంలో నేలకొండపలి ల్ల మండల తహసీల్దార్ దార ప్రసాదును వారందరు కల్సి వినతిపత్రం అందచేసారు. ముత్యాలమ్మ గుడి పునర్‌నిర్మాణం కోసం కృషి చేస్తానని మండల తహసీల్దార్ దార ప్రసాదు గువ్వలగూడెం ఎస్సీకాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం గ్రామ మహిళలు, ప్రజలు

# అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే కందాళ జన్మదిన వేడుకలు

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త**
పాలేరు నియోజకవర్గ శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి జన్మదిన వేడకలను సోమవారం కూసుమంచి క్యాంపు కార్యాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత సతీమణి విజయమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి కందాళ ఉపేందర్‌రెడ్డి



శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం నుండి బారీ జన సందోహం



మహిళల నృత్య కోలాట, డప్పు వాయిద్యాల నడుమ ప్రరజలకు అభివాదం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించి క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభా వేదికపై ఉన్న ఎమ్మెల్యే కందాళకు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, అధికారులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కందాళ జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కందాళ జన్మదిన వేడుకలకు హారజరైన పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కందాళ అందరికి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ నేలకొండపల్లి, కూసుమంచి,



తిరుమలాయపాలెం నుండి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు, అధికారులు, ప్రరజలు పెద్దఎత్తున హాజరైయ్యారు.

# పిండిప్రోలులో ఘనంగా ఎమ్మెల్యే కందాళ జన్మదిన వేడుకలు

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త**
పాలేరు నియోజకవర్గ శాసన సభ్యులు కందాళ ఉపేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం పిండప్రోలు గ్రామంలో తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదట ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి చిత్రంతో ఉన్న భారీ కేకును బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ..... పాలేరు శాసన సభ్యులు కందాల ఉపేందర్‌రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం ఏ ఆపద వచ్చినా ఆపద్బాంధవుడు లాగా సహాయ



సహకారాలు అందిస్తూ నిత్యం పేద ప్రజల వెంటే ఉంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి నేతృత్వంలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 నియోజకవర్గాలలో బీఆర్ఎస్ అభ్యర్థుల్నీ గెలిపించి తీరుతామని ఆయన అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ప్రవేవపెట్టిన సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తామని అన్నారు. ఈ నెల 18న తెలంగాన ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా పర్యటనను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయానలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, టీఆర్ఎస్ నాయకులు చామకూరి వెంకట్, చామకూరి కిరణ్, నాతి సత్యనారాయణ, పులుగుజ్జు మహేష్, మేకల రవి, పులిగుజ్జు ఉపేందర్, రాము, వెంకటేష్ తదతరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్మర్యంలో ఎంఎల్ఏ కందాళ జన్మదిన వేడుకలు

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :**

తిరుమలాయపాలెం మండల కేంద్రలో పాలేరు ఎమ్మెల్యే కదాళ ఉపేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గంలోని ప్రతి కుటుంబాన్ని తన కుటుంబంగా బావించి పార్టీలకు కులమతాలకు అతీతంగా బాధిత కుటుంబాలను ఆదుకుంటు ప్రజలకు సేక చేస్తున్నారన్నారు. కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచిత వైద్య రక్తదాన శిబిరాలు నిరుద్యోగులకి ఉచిత కోచింగ్ విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక చేయూత నిస్తూ అండగా నిలిచారని తెలిపారు. రాష్ట్ర చరిత్రలోనే కార్మికులకు కర్షక నిరుపేద కుటుంబాలకి సొంతంగా ఆర్థిక సాయం అందిస్తూ



మానవత్వం చాటుతున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సైతం కందాళ ఆర్థిక సాయాన్ని ప్రశంసించారన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, అభిమానులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచు మందానాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు పోలేపొంగు రామచంద్రు, వెంకటేశ్వర్లు, కొప్పుల శ్రీనివాస్, తాత రవీందర్, ఆర్మీ రవి, గుజ్జా రామకృష్ణ, గుగులోత్ శ్రీను, బండారు ఉపేందర్, ఏకాంబరం, లవంగి రాములు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్యే కందాళ పుట్టినరోజు వేడుకలు



**నేలకొండపల్లి, జనవరి 9 ప్రభాతవార్త:**
పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి జన్మదినోత్సవంను పురస్కరి ంచుకుని సోమవారం పిఎస్సా ర్ సెంటర్ నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్తడేకేక్‌ను నేలకొండపలి ల్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య కట్ చేసి అందరికి పంచారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి జన్మదినోత్సవం వేడుకలకు సంభందించి ఫెక్సీలను, బిఆర్ఎస్ జండాలతో ఆపార్టీ శ్రేణులు అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వజ్జ రమ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, స్దానిక ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపలి ల్ల, నేలకొండపలి ల్ల, నాచేపలి ల్ల పిఏసిఎస్ చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మీ, మేళ్ళచెరువు అరుణ, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, నేలకొండపలి ల్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, వెన్నబోయిన శ్రీను, అనగాని నర్సి ంహారావు, కొండా కనకప్రసాదు, పగిడికత్తుల రాంబాబు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## అదనపు వంటగదిని ప్రారంభించిన ఎంపీపీ

**ముదిగొండ,జనవరి 9, ప్రభాతవార్త :**
ముదిగొండ మండల పరిధిలోని న్యూలక్ష్మీపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గ్రామ పంచాయితీ నిధులతో అదనపు వంటగదిని ఎంపీపీ సామినేని హరిప్రసాద్, సర్పంచ్ వాకదాని కన్నయ్య, ఎంపీటీసీ కిరణ్, మాధవిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో సూర్యనారాయణ, సెక్రటరీ ఓబీనబోయిన రాంబాబు, ఎస్ఎంసీ చైర్మన్ సయ్యిద్ నాగుల్‌మీరా, వైస్ చైర్మన్ పెద్దపొంగు సునీత, జిల్లా కాంగ్రెష్ మైనార్టీ సెల్ ప్రదాన కార్యదర్శి మహ్మోద్ అజ్గర్, ఖాసీం బాబు, వార్డు మెంబర్లు సయ్యద్ రఫీ, మార్తి వీరయ్య, గడ్డం వెంకటరమణ, పాఠవాల అధ్యాపక సిబ్బంది, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ బండారు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదుగాలి

**నర్సింహేలపేట, జనవరి 9, ప్రభాతవార్త**
ముదిరాజులు రాజకీయంగా చైతన్యవంతులై ఎదుగాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు చిల్లా సహాదేవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మత్స్యశాఖ కార్యాలయంలో ముదిరాజ్ మహాసభ మండల సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు.కాగ ముదిరాజ్ మండల సభ మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన మంద వెంకన్న, ఉపాధ్యాక్షులుగా జయపురం గ్రామానికి చెందిన రావుల శ్రీను, పెద్దనాగారం గ్రామానికి చెందిన పదిర దేవేందర్, రామన్నగూడెం గ్రామానికి చెందిన బల్ల వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌవర అధ్యక్షులుగా ఎడ్ల వీరేందర్, ప్రధాన కార్యదర్శిగా నర్సి ంగపురం బంజరకు చెందిన నీలం వెంకన్న, కార్యదర్శిగా పడమటి గూడెం గ్రామానికి

# ప్రజావాణి సమస్యలపై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:*



ప్రజావాణిలో వచ్చిన సమస్యలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి సమస్యలు ధరఖాస్తులు స్వీకరించారు. వాటిని పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలానికి సంబంధించి వచ్చిన సమస్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహసీల్దార్లను, ఎంపీడీవోలను అడిగి తెలుసుకొని పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కరించిన ధరఖాస్తుల స్వభావంపై తనకు నివేదిక అందజేయాలని కోరారు. చుంచుపల్లి మండలం బాదావత్ తండా నుంచి హరిలాల్ దంపతులు, మణుగూరు మండలం సమితి సింగారం నుంచి ఇమాం, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్‌పాషాలు తమ ధరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గురుకుల జేఎల్ ఉద్యోగాల నియామకంపై విచారణ జరిపించాలి

**-ఒక ప్రధాన అధికారి కేంద్రంగా లక్షలాది రూపాయలు అవినీతి జరిగినట్లు ఆరోపణలు**

**-బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ కేంద్రంగా ఉమ్మడి జిల్లాలో గిరిజన సంక్షేమ గురుకుల అప్‌గ్రేడ్ చెందిన జూనియర్ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపదికన జూనియర్ లెక్చరర్‌ల నియామకాల్లో భారీ అవినీతి జరిగిందని, దీనిపై ఉన్నత స్థాయి అధికారులతో విచారణ జరిపించాలని సోమవారం స్థానిక హరిత హోటల్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. భద్రాచలం ఐటిడిఏ నుండి 21.09.2022న గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో తాత్కాలిక ప్రాదిపదికన జూనియర్ లెక్చరర్‌ల నియామకం కొరకు ప్రతికా ముఖంగా ప్రకటన ఇవ్వడం జరిగింది. ఈ ప్రకటన నందు వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అర్హత కలిగిన అభ్యర్ధులను 42 ఉద్యోగాలకు గిరిజన అభ్యర్ధులను ధరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆహ్వానించారు. కానీ 42 పోస్టులకు గాను 40 పోస్టులను మాత్రమే నియామకం జరిగింది. ఎటువంటి ప్రకటన లేకుండా మరొక 12 ఉద్యోగాలను నియమించడం జరిగిందని, ఇట్టి నియామకాలపై అనేక అనుమానాలు రేకెత్తిస్తుందని అన్నారు. ప్రకటనలలో లేని ప్రదేశాలలో అనేక మంది నిరుద్యోగ గిరిజన యువత అన్ని అర్హతలు ఉండి ఉద్యోగం పొందలేకపోయామని, ఈ నియామకాలు పూర్తిగా అవినీతిమయమని అభ్యర్ధులు తన వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలియజేశారు. ఈ నియామకాలపై ఉన్నతస్థాయి అధికారులతో పూర్తి విచారణ జరిపిస్తే ఐటిడిఏ కేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రధాన అధికారి అవినీతి బయట పడుతుందని అర్హత కలిగిన అభ్యర్ధులకు ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని, దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని యెర్రా కామేష్ కోరారు.

**-జూనియర్ లెక్చరర్‌ల నియామకాల ఆరోపణలపై భద్రాచలం ఐటిడిఏ ఏపీవోను ప్రభాతవార్త వివరణ కోరగా**

భద్రాచలం ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్‌రాజ్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా నియామకాలు పూర్తి పారదర్శకంగా జరిగాయని, ఇట్టి నియామకాల్లో ఎటువంటి అవినీతికి తావు లేదని అన్నారు. ప్రస్తుతం గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బంది నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు నిరూపించుకుని ఈ 12 ప్రదేశాలలో నియామకాల్లో చేరారని తెలియజేశారు. ఎటువంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నాం

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*భద్రాచలం ప్రభాతవార్త:*



గిరిజనుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నిరుపేదలైన గిరిజన కుటుంబాలకు అందేవిధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రు అన్నారు. సోమవారం తన ఛాంబర్లో వివిధ ఆదివాసీ గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్‌కు వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి, మిగతా వాటిని సంబంధిత అధికారులకు తప్పనిసరిగా అందేలా ప్రత్యే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పోడు భూముల సమస్యలు, రైతుబంధు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ రుణాలు, జీవనోపాధి పెంపొందించుట కొరకు స్వయం ఉపాధి పథకాలకు సంబంధించిన రునాల కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంట్ మోటర్లు, బోరు బావులు, మత్స్యకారుల సొసైటీల కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయం కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోలేని నిరుపేదలైన గిరిజనులు వైద్య ఖర్చుల కొరకు, అలాగే జీవనోపాధి చేసుకొని చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకోవడానికి ఆర్థిక సహాయం కొరకు, ఇతర సంక్షేమ పథకాలు కొరకు అర్జీలు సమర్పించుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్లలో నమోదు చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి ఐటిడిఏ ద్వారా విడుదలవుతున్న సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో భీమ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఎం జిసిసి విజయ్‌కుమార్, ఎస్ఓ సురేష్‌బాబు, ఏడీ అగ్రికల్చర్ భాస్కరన్, ఐటిడిఏ మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

*కొత్తగూడెం, జనవరి 9 - ప్రభాతవార్త:*



ఈ నెల 12వ తేదీన నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి వస్తున్నందు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెటిటన అనుదీప్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయాన్ని అన్ని శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్యాలయం ప్రారంభోత్సవంలో అధికారులకు కేటాయించిన విధులనరు అంకితభావంతో నిర్వహించాలని చెప్పారు. ఆహ్లాదకర వాతావరణంలో నిర్మించిన నూతన కలెక్టరేట్‌లోకి అన్నిశాఖల కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యాలయాలను పరిశుభ్ర పరిచి అందంగా అలంకరించాలని, మంగళవారం సాయంత్రం వరకు అన్ని ఏర్పాట్లు అధికారులు పూర్తి చేయాలని సంసిద్దంగా ఉండాలని అన్నారు. పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ ఈఈ భీమ్లా, డీఆర్‌డీవో మధుసూధన్‌రాజు, డీపీవో రమాకాంత్, డీసీవో వెంకటేశ్వర్లు, ఉద్యాన అధికారి మరియన్న, ఆర్‌ఐవో సులోచనారాణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, పశుసంవర్ధక అధికారి పురందర్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా రామయ్య నిత్యకళ్యాణం

*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో సోమవారం భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

